www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 గురువారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 28, నవంబర్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 6 సంచిక: 179, పేజీలు: 12, వెల: రూ.5/-



## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబర్ 27 (వెలుతురు): భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, మిగతా..2లో

## గౌతమ్ అదానీపై గందరగోళం..

* లోక్‌సభలో విపక్షాల గందరగోళం
* అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
* సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
* అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
* కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్



న్యూఢిల్లీ, నవంబర్ 27(వెలుతురు): అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ మిగతా..2లో

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

* మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
* మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
* మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
* మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నవంబర్ 27(వెలుతురు): మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మిగతా..2లో

## మోదీ నిర్ణయమే ఫైనల్

* మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు
* ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు



ముంబై, నవంబర్ 27 (వెలుతురు): మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి మిగతా..2లో



## నా డీఎన్‌ఏ బీజేపీ డీఎన్‌ఏ..

మీలాగా పది పార్టీలు తిరిగిన డీఎన్‌ఏ కాదు

* వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని.. సోనియా పేరుతో లేఖలు పంపడం నిజం కాదా?
* ఇంకా రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఉన్న రేషన్ కార్డులే
* అప్రజాస్వామిక భాషను కేసీఆర్ ప్రవేశపెడితే రేవంత్ కొనసాగిస్తున్నాడు.
* సీఎం రేవంత్ ఏడాది పాలనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్

ఢిల్లీ,నవంబర్ 27(వెలుతురు): తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బీజేపీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులందరం ప్రధానమంత్రిని కలిశాం. గత పార్లమెంటు సమావేశాల సందర్భంగా రిక్వెస్ట్ చేశాం. ఇవాళ ప్రధాని టైమ్ ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని ప్రధానమంత్రి అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా ప్రాజెక్టుల అమలుకోసం.. ప్రొయాక్టివ్‌గా పనిచేయాలని ప్రధాని సూచించారు. ప్రజా సమస్యల మీద ఎప్పుడూ పని చేయాలి. ప్రభుత్వంతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. 8 మంది లోక్ సభ సభ్యులం, రాజ్యసభ్యుడైన డాక్టర్ లక్ష్మణ్ .. 7 శాసన సభ్యులు, ఒక ఎమ్మెల్సీ అందరం కలిశాం. బీజేపీ శాసనసభాపక్షనేత మహేశ్వర రెడ్డి కూతురు వివాహ పనులున్నందున హాజరు కాలేదు. గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వారం, పదిరోజుల్లో సంవత్సరం పూర్తికానుంది. ఎన్నికలకు ముందు హామీలు, డిక్లరేషన్లు, గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. మిగతా..2లో

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

* లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
* వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
* నవంబర్ 30 నుంచి బీఆర్‌ఎస్ గురుకుల బాట
* డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
* విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
* సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
* ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
* బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 27(వెలుతురు): తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్ పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు. ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు మిగతా..2లో



## పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

* చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

హైదరాబాద్, నవంబర్ 27 (వెలుతురు): నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని మిగతా..2లో

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

* అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు
* హనుమకొండ, వరంగల్ జడ్పీల ఏర్పాటు
* స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వరంగల్, నవంబర్ 27(వెలుతురు): రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు మిగతా..2లో

## ఒవైసీ నిర్మాణాల్ని రేవంత్ రెడ్డి ఎందుకు కూల్చడం లేదు?

* మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్, నవంబర్ 27 (వెలుతురు): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్లను కూల్చేస్తున్నాడని, కానీ కాంగ్రెస్ ఉన్నత వర్గం, వారి బీఆర్ఎస్ మిత్రపక్షం, ఒవైసీ సోదరుల విశాలమైన అక్రమ నిర్మాణాలను, రాజభవనాల వంటి ఫాంహౌస్‌లను మాత్రం కూల్చడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ, రహదారుల పేరుతో ఫార్మా కంపెనీల పేరుతో భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ నిర్వాసితులకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూసీ ప్రక్షాళన చేపట్టినా దానిని పూర్తి చేసేది మాత్రం తమ బీజేపీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. అయితే మూసీ ప్రక్షాళన కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కులగణన నివేదిక రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో వరుస ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తోందన్నారు. హర్యానా, మహారాష్ట్రలో బీజేపీ సర్వేలకు భిన్నంగా విజయం సాధించిందన్నారు. ఝూరండ్, మిగతా..2లో

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం భేటీ

* భేటీలో పాల్గొన్న రాష్ట్ర ఎంపీలు
* పలు అంశాలపై చర్చలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 27: ఢిల్లీ లో బుధవారం నాడు కేంద్ర ఉపరితల రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తో ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి వద్ద పలు అంశాలపై చర్చించారు. తెలంగాణలో రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్లను వాహన్ పోర్టల్‌కు, డ్రైవింగ్ లైసెన్సులు సారథి పోర్టలకు మార్చడం, వాహన







స్క్రాపింగ్ సౌకర్యాల ఏర్పాటు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటు రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి ప్రభాకర్ తెలిపారు.

రెండు రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ (RVSF) కేంద్రాలు ఇప్పటికే ఆమోదించబడ్డాయన్నారు. 37 (ముప్పై ఏడు) ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్‌నెస్ టెస్టింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి పరిపాలనా అనుమతి ఇవ్వబడిందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి, తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు చేసిన మరియు రిజిస్టర్ చేయబడే వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మద్దతుకు పలు రకాల విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాం అక్కడ వాటికి అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.ఢిల్లీలోని ఐడీటీఆర్ తరహాలో 15వ ఫైనాన్స్ కమిషన్ కింద హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాలో డ్రైవర్లకు చాలా శిక్షణ అవసరం ఉన్నందున ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (IDTR) ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేసిన మిగతా..2లో

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

* మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం
* ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 27(వెలుతురు): తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం భేటీ

**మొదటిపేజీ తరువాయి..**

మంత్రి ప్రభాకర్ గౌడ్. అంతే కాకుండా బహుళ-లేన్ ఆటోమేటిక్ వెహికల్ ఫిట్‌నెస్ టెస్టింగ్ స్టేషన్‌ను నిర్మించడానికి అనుమతి ఇవ్వాలని రోడ్ సేఫ్టీ కోసం పబ్లిక్ వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అమలు కోసం మరియు ఈ-చలాన్ ల ఆటో జనరేషన్ ద్వారా జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులను గుర్తించాలన్నారు. వాహన్ ,సారథి సాఫ్ట్‌వేర్‌లకు బదిలీ చేయడం - డిపార్ట్‌మెంట్ వాహనం డేటాను NIC నిర్వహించే నేషనల్ రిజిస్ట్రీకి పోర్ట్ చేయాల ని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే NIC ద్వారా వాహన్.సారథి అమలుకు అనుమతిని ఇచ్చింది. దీని కోసం ప్రత్యేక బృందాన్ని ఉంచాలని NIC ని ఆదేశించవచ్చు, తద్వారా పోర్టింగ్ వేగంగా డేటాను క్రోడీకరణ చేయవచ్చునని మంత్రి ప్రభాకర్ చెప్పారు. ఎంవీఐ మరియు ఏ ఎం వి ఐ లకు నాణ్యమైన సాంకేతికంగా ఫీల్డ్ శిక్షణ ఇవ్వడానికి నిధులు మంజూరు చేయాలన్నారు.ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల స్థాపనకు భారీ డిమాండ్ మరియు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని సహకరించాలన్నారు.అందుబాటులో ఉన్న 21 డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లను ఆటోమేట్ చేయడానికి మద్దతును అందించి దానికి కేంద్ర రవాణా మంత్రిని కోరారు.పారదర్శకంగా మరియు సాంకేతికతతో నడిచే వేగవంతమైన పరీక్ష కోసం 21 డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు.అంతే కాకుండా ఈ నియోజకవర్గం హుస్నాబాద్ లో పలు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లు గా విస్తరించేందుకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.ఈ సమావేశంలో మంత్రితో పాటు ఎంపీలు మల్లు రవి,బలరాం నాయక్,రఘురామ్ రెడ్డి,గడ్డం వంశీ కృష్ణ, సురేష్ షెట్కార్ పాల్గొన్నారు.

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..**

రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతో ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక భారతీయ అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**

ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేకున్నారు. అయినా సీఎం ఢిల్లీ తిరిగేందుకే సమయం సరిపోతుంది లేదని విమర్శించారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామని తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. గురుకులాలపై ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

## ఒవైసీ నిర్మాణాల్ని రేవంత్ రెడ్డి ఎందుకు కూల్చడం లేదు?

**మొదటిపేజీ తరువాయి..**

జమ్ము కశ్మీర్‌లో తమకు ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాల్లో 50 సీట్లు కూడా గెలవలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి డిమోలిషన్ మ్యాన్ అని, అంటే కూల్చివేతల మనిషి అని బూర నర్సయ్య గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ పరిస్థితి పెనం నుంచి పొయ్యి మీద పడినట్లుయిందని వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలలో గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి... ప్రజలను మోసం చేసిందన్నారు.

## మోదీ నిర్ణయమే ఫైనల్

**మొదటిపేజీ తరువాయి..**

అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు.మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్టు పేర్కొన్నారు." నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తల నాయకుడిగా ఎదిగాను"అని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శిండే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహాయుతి అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ ఠాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు."ప్రమాణస్వీకారం కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడితేనా బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు.

# వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

**మొదటిపేజీ తరువాయి..**

పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, తొందర్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27



మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్ధతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

## పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి..**

నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిల్లలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

## నా డీఎన్‌ఏ బీజేపీ డీఎన్‌ఏ..

**మొదటిపేజీ తరువాయి..**

సమస్యల మీద మాట్లాడితే.. వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి దాడి చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలో.. రేవంత్ వ్యవహరిస్తున్నారు. మూసీ మీద ఆందోళన చేస్తే.. వ్యక్తిగతంగా మాట్లాడతారు తప్ప సమాధానం ఇవ్వరు. ఏడాది కాలంలో మీరేం పనిచేశారో చెప్పండి. 7న ప్రమాణ స్వీకారం చేస్తాం.. 9న సోనియా జన్మదినం సందర్భంగా.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఏమైంది? డిసెంబర్ 9న పింఛన్లు పెంచుతామన్నారు? ఏమైంది? వందరోజుల్లో 6 గ్యారెంటీలు. ఏడాదిలో 420కి పైగా సబ్ గ్యారెంటీలు పూర్తిచేస్తామని చెప్పారు. ఏమైంది.

ఇది పూర్తి వైఫల్యం. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగ యువత.. విద్యారంగం ఇవాళ అన్ని రంగాల్లో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి.

ఇవేవీ సాధించలేదు.. కానీ.. వారంరోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు. ఏడాదిలో ఏం సాధించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు, వ్యక్తిగత దాడులు, అక్రమ కేసులు, గాలిమాటలు తప్ప.. ఈ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ సాధించిందేమీ లేదు. నేను సమస్య గురించి మాట్లాడితే.. కిషన్ రెడ్డి డీఎన్ఏ ఏంటి అని అడుగుతున్నారు. నా డీఎన్‌ఏ బీజేపీ డీఎన్‌ఏ. మీలాగా పది పార్టీలు తిరిగిన డీఎన్ఏ కాదు.. బీజేపీ పార్టీ తరఫున.. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలమీద.. డిసెంబర్ 1 నుంచి 5 వరకు.. రాష్ట్రవ్యాప్తంగా కార్య క్రమాలు చేపడతాం. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. నాలుగైదు నెలలుగా.. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.

అనేక రకాలుగా సంఘటనలు జరుగుతున్నాయి. విపక్షాలను తిట్టడం మీద పెట్టే దృష్టి పాలనమీద పెడితే.. రాష్ట్రం పరిస్థితి బాగుంటుంది. కానీ సీఎం దీన్ని పట్టించుకోవడం లేదు. రెండ్రోజుల క్రితం కొమురం భీం జిల్లాలో.. శైలజ అనే అమ్మాయి.. ఫుడ్ పాయిజనింగ్‌తో చనిపోయింది. దీని మీద సీఎం కనీసం దృష్టిపెట్టరు. సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయరు. సంబంధం లేని విషయాలపైనా ఆయనకు ఆసక్తి ఎక్కువ.

అందుకే బీజేపీ తరఫున.. రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా..ఇప్పటికైనా నిర్మాణాత్మకంగా పాలనమీద దృష్టిపెట్టాలని కోరుతున్నాను. రాజకీయ పరమైన ఆరోపణలు, ప్రత్యారోపణలతో.. తెలంగాణ నష్టపోతోంది. తెలంగాణ గతంలో బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ కారణంగా.. రాష్ట్రం నష్టపోతోంది. రాజకీయ వ్యవస్థ భ్రష్టు పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు, వ్యక్తిగత దాడులు.. అసాధ్యమైన అంశాల్లో.. ప్రజలను మభ్యపెట్టేలా పనులు చేయడంలో ఇద్దరూ ఇద్దరే.

కాంగ్రెస్ వాళ్లు.. బీఆర్ఎస్ వాళ్లను చేర్చుకున్నారు.. బీఆర్ఎస్ వాళ్లు.. కాంగ్రెస్ వాళ్లను చేర్చుకున్నారు. చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. సకాలంలో నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నిస్సిగ్గుగా.. కాంగ్రెస్ టికెట్ మీద గెలిచిన వారు బీఆర్ఎస్ లో చేరి.. మంత్రులయ్యారు. ఆ పార్టీ నాయకులు.. అక్కడ గెలిచి.. ఇక్కడ మంత్రులయ్యారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా? ఇంతకన్నా రికార్డులు, సాక్ష్యాలు ఇంకేం కావాలి? ప్రభుత్వాలు హామీల అమలుకు సమయం ఇవ్వాలి. కానీ రెండ్రోజుల్లో హామీలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం.. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని.. సోనియా గాంధీ పేరుతో లేఖలు పంపడం.. నిజం కాదా? నిరుద్యోగులు.. రాహుల్, రేవంత్ చెప్పిన మాటలను విని మోసపోయారు. జాబ్ క్యాలెండర్లు విడుదలతో యువతను మోసం చేశారు. రైతులకు రైతు భరోసా.. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తామన్న డబ్బుల సంగతేంది? మహిళలకు రూ.2,500 ఇస్తామన్న సంగతేమైంది?

నిరుద్యోగ భృతి, ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు? ఎందరికి అందింది?

సుమారు 13 పంటలకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. కనీసం వరికి కూడా ఇవ్వకుండా.. సన్నబియ్యం, దొడ్డు బియ్యం అని కొత్త రూల్స్ జోడించడం దారుణం. ధాన్యం కొనుగోలును.. కేంద్రం డబ్బులిచ్చి కొంటుంటే.. కొనుగోలు కేంద్రాల నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చేతకావడం లేదు. మహిళలకు సంబంధించి.. తులం బంగారం, కల్యాణ లక్ష్మి, వృద్ధాప్య పింఛన్, దివ్యాంగుల పింఛన్.. ఒక్క రూపాయి కూడా పెరగలేదు. ఉన్నది సరిగ్గా ఇవ్వడం లేదు.

రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఉన్న రేషన్ కార్డులే ఇంకా నడుస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతున్నా.. తెలంగాణ రాష్ట్రం లో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోవడం దురదృష్టకరం.

పాలనమీద దృష్టిపెట్టాలని కాంగ్రెస్ కు సూచిస్తున్నాను. ముఖ్యమంత్రి హుందాగా వ్యవహరించాలి.

ఎవరైనా సమస్యమీద మాట్లాడితే.. వ్యక్తిగతంగా విమర్శించే ప్రయత్నం, దిగజారి మాట్లాడే ప్రయత్నం సరికాదు. అప్రజాస్వామిక భాష మాట్లాడటాన్ని కేసీఆర్ ప్రవేశపెడితే.. రేవంత్ కొనసాగిస్తున్నాడు. అసలు రాష్ట్రంలో ఏం మార్పు వచ్చింది? కాంగ్రెస్ పాత అలవాటు ప్రకారం.. అవినీతి విలయతాండవం చేస్తోంది. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పూర్తిగా దెబ్బతిన్నది.

గతంలో.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు అప్పులమీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపితే.. ఇప్పుడు కూడా ఇదే పరిస్థితి. చిన్న చిన్న పట్టణాలకు కూడా డెవలప్ మెంట్ అథారిటీలు ఏర్పాటుచేసి.. డబ్బులు ఖర్చుచేస్తున్నారు. 30వ తేదీనాడు. దీనిపై విస్తృతస్థాయిలో హైదరాబాద్ లో చర్చిస్తాం. ఆ తర్వాత డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు ఇంటింటికి వెళ్తాం. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం.

అమెరికాలో చట్టాల అమలు విషయం అక్కడి ప్రభుత్వం చూసుకుంటుంది. పార్లమెంటు సమావేశాలకు ముందు.. ఏదో ఒక ఇలాంటి అంశాన్ని సృష్టించి.. కుట్ర చేస్తున్నారు. ఇది కుట్రపూరితమైన చర్య. తప్పు జరిగితే.. చర్యలు తీసుకోవాల్సిందే తప్ప అనవసర విమర్శలు చేయొద్దు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే ప్రయత్నం ఏనాడూ చేయలేదు. చేయదు. ప్రజా సమస్యల మీద పోరాడండి, కేంద్రప్రభుత్వ పథకాలు అమలుచేయండి. క్షేత్రస్థాయిలో నిర్మాణాత్మకంగా పనిచేయాలని మోదీ సూచించారు. ఆ మార్గంలోనే మేం ముందుకెళ్తున్నాం. డిసెంబర్ చివరి నాటికల్లా.. సంస్థాగత ఎన్నికలు పూర్తవుతాయి. పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక పూర్తవుతుంది. కర్ణాటకలో ఇవాళ ఎన్నికలు జరిగినా.. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం.

కాంగ్రెస్ పాలిస్తున్న 3 రాష్ట్రాల్లో.. దయనీయమైన పరిస్థితులున్నాయి. 11 నెలల్లోనే.. 11 ఏండ్లలో రావాల్సిన వ్యతిరేకత కాంగ్రెస్ పాలనకు వస్తోంది.

## గౌతమ్ అదానీపై గందరగోళం..

**మొదటిపేజీ తరువాయి..**

అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

"చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నా యని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడు తుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు.

ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకర మైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.


## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

**మొదటిపేజీ తరువాయి..**

మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయ పడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ క్లర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్‌గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

## రోప్‌వే ప్రాజెక్టుపై ఆందోళన

**శ్రీనగర్, నవంబర్ 27 (వెలుతురు):** జమ్మూకశ్మీర్‌లోని కాట్రా బేస్ క్యాంప్ వద్ద రోప్‌వే ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించారు. ట్రెక్కింగ్ రూట్‌లో ఆ రోప్‌వే నిర్మించాలనుకున్నారు. కానీ రియాజీ జిల్లాకు చెందిన కార్మికులు, షాపు ఓనర్లు.. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భూపిందర్ సింగ్, సోహన్ చాంద్ నేతృత్వంలోని ఆందోళనకారులు.. ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అయితే వాళ్లను పోలీసులు అడ్డుకోవ డంతో.. ఘర్షణలు తలెత్తాయి. సింగ్, చాంద్‌ను అరెస్టు చేశారు. సోమవారం జరిగిన ఘర్షణకు చెందిన ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ప్రదర్శన చేపట్టారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న సీఎం

వెలుతురు.హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 27:
శంషాబాద్ జీఎంఆర్ అరెనాలో బుధ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కుమార్తె రిత్విక వివాహమహోత్సవ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులతో పాటుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క. మంత్రి సీతక్క. ఎంఎల్ సి జీవన్ రెడ్డి. నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీని కలిసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

(రాపర్తి భాస్కర్ గౌడ్)



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 27:
ఢిల్లీ లో బుధ వారం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు . వయనాడ్ ఎంపి.ప్రియాంక గాంధీ ని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీ ఈ సందర్భంగా మంత్రి ప్రభా కర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించి అడిగి తెలుసుకున్న ప్రియాంక గాంధీ. అలాగే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని. పలు అంశాలపై ఆమె చర్చించారు.

## జాతీయ స్థాయిలో బీసీ కులగణనను చేపట్టాలి

### మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే : జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 27:
బీసీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5,6 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



పేర్కొన్నారు. బీసీల చలో ఢిల్లీకి సంబంధించిన గోడపత్రికలను స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బీసీ కుల సంఘాలతో కలిసి విడుదల చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ పేరుకే 50 శాతం పైగా బీసీల జనాభా ఉందని కానీ ప్రాతినిధ్యంలో మాత్రం 15 శాతం కూడా దాటడం లేదని అన్నారు అసెంబ్లీ,పార్లమెంటు సీట్లన్నీ అగ్రకులాలకే అగ్రిమెంట్లుగా మారుతున్నాయని బీసీలకు ఎలాంటివి కూడా దక్కడం లేదని ఆయన విచారణ వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం జనవరి 2025 లో చేపట్టే జాతి జనగణనలో బీసీ కులగణన చేయాలని అంతేకాకుండా బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం అసలే ఉండడం లేదని చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లింగంగౌడ్ డిమాండు చేశారు.

ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,సందేన బోయిన జయమ్మ, తిరందాసు విష్ణు, చేగొండి మురళి యాదవ్, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, మండలి సావిత్రి, దాశరాజు జయరాజు, శరత్ ,శ్రీధర్ ,తిరుపతయ్య ,సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష

### - సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు, క్రిస్టియన్ ప్రజాప్రతినిధులు

వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 27:
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకల నిర్వహణపై ప్రజాభవన్‌లో సెలబ్రేషన్ కమిటీ సభ్యులు, అధికారులతో బుధవారం రాష్ట్ర డిప్యూటీ



సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు.

ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఎక్బాల్, జీ.ఏ.డి డైరెక్టర్ ఎస్. వెంకట్రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కాంతి వెస్లీ, మాజీ ఎమ్మెల్యే క్రిస్టెన్ లాజరస్, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సబిత తదితరులు పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం ఏబీవీపీ రికార్డు స్థాయిలో
# 5,512,470 సభ్యత్వాన్ని సాధించింది

### ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా స్థానాన్ని పునరుద్ఘాటించింది : ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 27:
బుధవారం రోజున ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి శ్రావణ్ బి రాజ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) యొక్క 70వ జాతీయ సమావేశం నవంబర్ 22-24, 2024 వరకు గోరఖ్‌పూర్‌లోని దీనదయాళ్ ఉపాధ్యాయ విశ్వవిద్యాలయంలో జరిగింది. దేశవ్యాప్తంగా 1300 మందికి పైగా ఎంపిక చేసిన ప్రతినిధుల సమక్షంలో భారతదేశ వైవిధ్యం మరియు వివిధ రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే అనేక చారిత్రాత్మక క్షణాలకు ఈ సమావేశం సాక్ష్యంగా నిలిచిందని అన్నారు . ఈ సదస్సును జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబు (పద్మశ్రీ గ్రహీత) ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌ను శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చంపత్ రాయ్ ప్రారంభించారు. యశ్వంతరావు కేల్కర్ యూత్ అవార్డ్ 2024, మహారాష్ట్రలోని థానేకి చెందిన శ్రీ దీపేష్ నాయర్‌కు నైపుణ్యాభివృద్ధి మరియు వికలాంగుల విద్యలో గణనీయమైన పాత్రను పోషిస్తున్న శ్రీ దీపేష్‌కు ?1,00,000, సర్టిఫికేట్ మరియు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా మెమెంటో అందించారు.

ఈ సంవత్సరం ఏబీవీపీ రికార్డు స్థాయిలో 5,512,470 సభ్యత్వాన్ని సాధించింది, ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా స్థానాన్ని పునరుద్ఘాటించింది.

విద్య నాణ్యత, ఫీజుల పెంపు, ఆహార కల్తీ, అంతర్జాతీయ వేదికలపై భారత్ దౌత్యం మరియు మణిపూర్‌లో హింసను ఖండిస్తూ ఈ సదస్సు ఐదు తీర్మానాలను ఆమోదించింది.

ఏబీవీపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రొఫెసర్ రాజశరణ్ షాహి



మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వీరేంద్ర సింగ్ సోలంకిని సమావేశం ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ మీడియా సమావేశాన్ని ఉద్దేశించి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ ఏబీవీపీ జాతీయ మహాసభల్లో ముఖ్యంగా ఈ సంవత్సరం ప్రత్యేకంగా యువ మంచ్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీని యొక్క ముఖ్య ఉద్దేశం వికసిత్ భారత్ కోసం విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇండియన్ ఎకానమీ, పొలిటికల్ ఇస్లాం, ఇంటర్నేషనల్ రిలేషన్షిప్, మీడియా సోషల్ మీడియా, సొసైటీ, బార్డర్ ఇష్యూస్ లాంటి అనేక అంశాలు 2047 విజన్ కోసం ఏ విధంగా ఈ అంశాల యొక్క పాత్ర ఉండాలనేది విద్యార్థుల యొక్క వినూత్నమైన కాన్సెప్ట్ ద్వారా విద్యార్థులే విద్యార్థులకు అర్థం చేసే విధంగా నిర్వహించడం జరిగింది. ఈ యువ మంచ్ లో అన్ని రాష్ట్రాల నుంచి ఒక్కొక్క విద్యార్థి నాయకులు పాల్గొని ఒక్కో అంశం పైన వికసిత్ భారత్ కోసం విజన్ ఆఫ్ 2047 గురించి అనేక వినూత్నమైన కాన్సెప్ట్ ని విద్యార్థుల ముందు ఉంచి వీటి ద్వారా వికసిత్ భారత్ ను సాధించగలము అని ఒక సంకల్పాన్ని విద్యార్థుల ముందు ఉంచడం జరిగింది. దీని ద్వారా విద్యార్థి పరిషత్ విద్యార్థి యువత యొక్క పాత్ర ఆలోచనలు వికసిత్ భారత్ లో ముందుండాలని ముఖ్యంగా యువతతోనే ఇది సాధ్యమవుతుందని ఆలోచనను తీసుకొచ్చి ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విశేషంగా చెప్పుకోవచ్చని అన్నారు. యువత విషయంలో ఈ విధంగా ఆలోచించగలిగేది ఒక విద్యార్థి పరిషత్ కు మాత్రమే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ సెక్రెటరీ శ్రీకాంత్, స్టేట్ జాయింట్ సెక్రెటరీలు శ్రీనాథ్, పృధ్వి, కళ్యాణీలు పాల్గొన్నారు.

## శైలజకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలం

### శైలజ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

### బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 27:
ఆసిఫాబాద్ జిల్లా గాంధార గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో ఈ నెల 5 న నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ అయి గత 20 రోజులుగా చికిత్స పొందుతూ నిన్న తుది శ్వాస విడిచిన చిన్నారి శైలజ మృతిపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఘటనకు కారణమైన వారిని సస్పెండ్ చేయాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్ చేస్తుంది. అక్టోబరు 31 న మొత్తం 63 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా ఆసుపత్రి పాలైనారు.

ఫుడ్ పాయిజన్ జరిగి తీవ్రమైన అనారోగ్యానికి గురైన విద్యార్థిని శైలజకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని , శైలజ మృతికి కారకులైన వారిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేయాలని అలాగే ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకునీరెత్తినట్లుగా ఉందనీ, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న కలుషితహార సంఘటనలపై తక్షణమే సమగ్ర దర్యాప్తుకు నిర్ణీత కాలవ్యవధితో రిటైర్డు జడ్జితో ఒక విచారణ





కమీషన్ నియమించాలని కోరుతున్నాం. మధ్యాహ్న భోజనం తయారీ కోసం వినియోగిస్తున్న బియ్యం, వంట సరుకుల నాణ్యత పరిశీలనకు మండల విద్యాధికారి, తహసీల్దార్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, మండల వైద్యాధికారులతో కూడిన ఒక మానిటరింగ్ కమిటీనీ నియమించి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసే బాధ్యత ఆ కమిటీకి అప్పగించాలని అన్నారు. హాస్టళ్ల గురుకులాల్లో పిల్లలకు పెట్టే ఆహారాన్ని ముందుగా వార్డెన్లు రుచి చూసిన తర్వాతనే వడ్డించాలని, అదేవిధంగా హైస్కూళ్లలో కూడా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు పెట్టించాలని రూల్స్ ఉన్నప్పటికీ అవి ఎక్కడా అమలు కావడం లేదు.

అందుకే ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నవి. కనుక తప్పనిసరిగా ఆయా విద్యాసంస్థల వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు వడ్డించే ముందు తిని సర్టిఫై చేసిన తర్వాతనే పిల్లలకు భోజనము పెట్టే విధంగా ఇది అందరూ పాటించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, ఇవి అమలవుతున్నవి లేనిదీ మండల స్థాయి మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ చేయాలనీ వారన్నారు.

ప్రభుత్వం కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ఉండే విధంగా గురుకులాల్లో సమయపాలన మార్చి కార్పొరేట్ పాఠశాలల సమయపాలన తీసుకువచ్చి వారి మెదళ్ళపై భారాన్ని మోపి అంతిమంగా వారు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపిస్తుందని తెలిపారు కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సొసైటీల గురుకులాలలో సమయపాలనను పాత పద్ధతిలోనే కొనసాగించి విద్యార్థుల మరణాలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో సమగ్ర విచారణ చేపట్టే విధంగా కమిటీని ఏర్పాటు చేసి ఫుడ్ పాయిజన్లకు కారణాలు ఏంటో తెలుసుకొని వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నాం

### మాగనూరు సర్కార్ బడిలో మళ్ళీ వికటించిన మధ్యాహ్న భోజనం

### వారంలోపే మూడో సారి ఫుడ్ పాయిజన్ కారణంగా 30 మంది విద్యార్థులకు అస్వస్థత

### ముఖ్యమంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 27:
మగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మళ్ళీ ఫుడ్ పాయిజన్ తో 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం ఆందోళన కలిగించే విషయమని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా గుండు కిష్టయ్య, ఇంజమూరి రఘునందన్ అన్నారు.

గత బుధవారం 20 వ తేదీన నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుషితాహార ఘటన విషయం తెలియగానే సీఎంరేవంత్ రెడ్డి సీఎస్ శాంతికుమారి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఫోన్ చేసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వరుసగా ఫుడ్ పాయిజన్ కావడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యకం చేశారని పత్రికల్లో వార్తలు వచ్చాయి. మరి సీఎం సీరియస్ ఆయినా అధికారుల్లో కదలిక లేదా? సిఎం రేవంత్ రెడ్డి గారి స్వంత జిల్లాలోనే ఈ పరిస్థితి ఉంటే రాష్ట్రమంతటా ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇదే మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారంలో మూడు సార్లు ఫుడ్ పాయిజన్ ఐతే అధికారులు ఏం చేస్తున్నారు? నిద్ర పోతున్నారా? అని హై కోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది.

నిన్న మంగళవారం 26 వ తేదీన నారాయణపేట జిల్లాలోలోని మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ తో 30 మంది పిల్లలు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైనారు. వారంలో మూడుసార్లు ఒకే పాఠశాలలోని పిల్లలు అస్వస్థతకు గురి కావడం ఆందోళన కలిగించే విషయం అని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు.

నిన్న జగిత్యాల జిల్లా రాయికల్ మండలము అల్లిపూర్ జ్యోతిబా పూలే బాయ్స్ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉడకని అన్నం... నీళ్ళలాంటి పప్పు.. ఈ భోజనాన్ని పిల్లలు ఎలా తింటారు? మీ పిల్లలకు ఇలాంటి ఆహారమే పెడుతారు? అని స్కూల్ యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్ లోకి వెళ్ళి పరిశీలించి ఆహారపదార్థాలు క్వాలిటీ లేకపోవడంపై ఆగ్రహంతో వెంటనే అక్కడి నుండే కలెక్టర్ కు లెటర్ వ్రాసారు.

నిన్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రైమరీ మరియు హై స్కూల్ ను సందర్శించి సర్కారు హాస్టళ్లు, పాఠశాలల్లో చదివే పిల్లల భోజనాల విషయంలో ఎక్కడ రాజి పడవద్దని అన్నారు. వంటలు చేయడానికి ముందే కూరగాయలు, వంట సరుకుల నాణ్యత పరిశీలించాలని, భోజనాలను ప్రతిరోజు తనిఖీ చేయాలని, టీచర్లు



వంతల వారీగా ఈ బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశించారు. ఇలా అధికారులు ప్రజా ప్రతినిధులు ఆయా విద్యాసంస్థలు తనిఖీలు చేసినప్పుడు అనేక అవకతవకలు బయటపడుతున్నవి. అవి ఎప్పటికప్పుడు సరిచేసుకోవడంలో నిర్లక్ష్యము కనపడుతున్నది.

రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్‌లు మొదలుకొని కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, విద్యాశాఖాధికారులు ప్రభుత్వ హాస్టళ్లు, స్కూళ్ళు, గురుకులాలు తనిఖీలు చేస్తూనే ఉన్నారు.

అయినా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగడం విద్యార్థులు ఆసుపత్రుల పాలు కావడం, వాళ్ళ తల్లిదండ్రుల మా పిల్లల భవిష్యత్తు ఏమిటని ఆందోళన చెందడం తెలంగాణ రాష్ట్రంలో సర్వసాధారణం అయ్యింది. ప్రతిపక్షమే కాదు స్వపక్షం ప్రజా ప్రతినిధుల సందర్శనలో కూడా పలు అవకతవకలు బయటపడుతున్నవి.

ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై 27 రోజులకు పైగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురుకుల విద్యార్థి శైలజ మరణించిన మరుసటిరోజే మళ్ళీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ ఘటన చోటు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మాగనూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 30 మందికి పైగా విద్యార్థులు గురికావడానికి ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే కారణమని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని బాలల హక్కుల సంక్షేమ సంఘం మండిపడింది. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయా! అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటి వరకు ఈ సంవత్సర కాలంలో మొత్తం 48 మంది చనిపోయారని తెలుస్తుంది. 23 మంది ఆత్మహత్యకు గురయ్యారు. 8 అనుమాస్పద ఘటనలు కాగా ఫుడ్ పాయిజన్ తో నలుగురు మృతి చెందారు. అనారో గ్యంతో 13 మంది విద్యార్థులు చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 38 గురుకులాల్లో కలుషితాహార ఘటనల్లో 888 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా నలుగురు చనిపోయారు. ప్రభుత్వం ఇకనైనా గురుకులాలపై దృష్టి పెట్టాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనం పై, గురుకులాల్లోని సమస్యలపై సమీక్ష చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇక ముందు ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేస్తుందని వారన్నారు.



- ఇంజమూరి రఘునందన్,
సెల్ : 9866102962
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్)

# సంపాదకీయం

## విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు పక్రియ వచ్చింది. టెండర్ల పక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు. ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎలోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాప్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, అడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం. దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ - జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు. చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్.

దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యూ గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం. మొత్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోదీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు.

క ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. అదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది. ఆ తర్వాత మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించి వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలను, వార్తలను ఖండించారు.

# మణిపూర్ మంటలు చర్చలతోనే చల్లారాలి!

స్వల్ప విరామం అనంతరం మణిపూర్ మళ్లీ మండుతోంది. హింసాత్మక సంఘటనలకు సంబంధించిన సరికొత్త వార్తలు రాష్ట్రం అంతటి నుంచి వస్తున్నాయి. వివాదం పరిష్కారంలో వైఫల్యం పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పట్ల నిరసనోద్యమానికి ఈ దఫా విద్యార్థులు సారథ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం జాతుల మధ్య సాగుతున్న దౌర్జన్యకాండను కట్టడి చేయడానికి మోహరించిన అదనపు కేంద్ర బలగాలను ఉపసంహరించాలని విద్యార్థి సంఘాలు కోరాయి. ఏడాదిన్నర పైగా ఘర్షణలు కొనసాగుతున్నా ప్రశాంత పరిస్థితుల పునరుద్ధరణలో ఆ బలగాలు విఫలమయ్యాయని సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉధృతమవుతున్న హింసాత్మక సంఘటనలు కారణంగా రాష్ట్రంలోని విద్యా సంస్థలను మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం, రాష్ట్ర 'ప్రాంతీయ, పరిపాలన సమగ్రత'ను పరిరక్షించాలన్న పిలుపు పట్ల వారు మణిపూర్ రాజ్‌భవన్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఇంఫాల్ లోయలో ముగ్గురు వ్యక్తులను బలిగొన్న ఇటీవలి డ్రోన్, క్షిపణి దాడుల నేపథ్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. అయితే, ఆ దాడుల్లో డ్రోన్లను గానీ, రాకెట్లను గాని ఉపయోగించలేదని అసోం రైఫిల్స్ విశ్రాంత డిజి లెఫ్టినెంట్ జనరల్ పిసి నాయర్ ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన మణిపూర్ పోలీసులను 'మెయితీ పోలీసులు' గా కూడా అభివర్ణించారు. జాతుల మధ్య ఘర్షణలో వారు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. మణిపూర్ పోలీస్ శాఖ దానిని ఖండించింది. డ్రోన్, హైటెక్ క్షిపణి దాడులు జరిగాయనేందుకు ఆధారాలు ఉన్నాయని పోలీస్ శాఖ తెలిపింది. డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. మణిపూర్ పోలీసులపై వ్యాఖ్యలకు అసోం రైఫిల్స్ విశ్రాంత డిజిని మణిపూర్ పోలీస్ శాఖ తీవ్రంగా విమర్శించింది.

మెయితీ, కుకీ జో సమాజాల మధ్య జాతుల పరమైన చీలిక రాష్ట్రం జాతుల మధ్య తీవ్ర వైరుధ్యాలను సృష్టించింది. ఎవరైనా కుకీ అయినట్లయితే సదరు వ్యక్తి పోలీస్ అధికారి లేదా సైనికాధికారి లేదా రాజకీయ నాయకుడు అయినప్పటికీ బఫర్ జోన్ దాటి వెళ్లజాలడు. కుకీ జో తెగకు చెందిన మాజీ సైనికుడు లింఖొలాయ్ మాతె గత సెప్టెంబర్ 9 రాత్రి యాదృచ్ఛికంగా మెయితీ మెజారిటీ ప్రాంతంలోకి ప్రవేశించినప్పుడు అతనిని ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో కొట్టి చంపారు. సంఘర్షణల సమయంలో మణిపూర్ పోలీస్, కేంద్ర బలగాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు సర్వసాధారణంగా మారాయి.

ఆ సమాజాల మధ్య అపనమ్మకం ఎంత గాఢంగా ఉంది అంటే భద్రత దళాలు, శాంతి భద్రతల పరిరక్షక సంస్థలు జాతుల పరంగా చీలిపోయాయనే ఆరోపణలు ఉన్నాయి. అటువంటి దౌర్జన్యకరం పరిస్థితిలో సంఘటిత కృషితో ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడి తీరవలసిన అవసరం భద్రత దళాలపై ఉన్నప్పుడు వారు పరస్పరం నిందించుకుంటున్నారు. పోలీసులు, భద్రత బలగాల మధ్య సమన్వయం లేమిని దుండగులు, సంఘ వ్యతిరేక శక్తులు అవకాశంగా తీసుకుంటున్నారు. జర్నలిస్టులు, మేధోవర్గాలు కూడా జాతులపరంగానే కాకుండా, సంఘర్షణపై తమ దృక్పథంలో కూడా మణిపూర్ వివాదంపై చీలిపోయారు. దానిపై విస్తృతంగా ప్రచారం సాగుతోంది. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) వంటి దర్యాప్తు సంస్థలు, ప్రభుత్వంతో కాల్పుల విరమణ, ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంపై సంతకం చేసిన ఎన్ఎస్‌సిఎన్ ఐఎం వంటి తీవ్రవాద సంస్థలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటుండడం కూడా వేధిస్తోంది. రాష్ట్రంలో జాతుల మధ్య హింసాకాండను రేకెత్తించి, రాష్ట్రాన్ని అస్థిరపరచేందుకు మణిపూర్‌లోకి రెండు నిషిద్ధ మెయితీ సంస్థల చొరబాటుకు ఎన్ఎస్‌సిఎన్ ఐఎంలోని 'చైనా మయన్మార్ మాడ్యూల్' సాయం చేసిందని ఆరోపిస్తూ ఎన్ఐఎ ఒక చార్జిషీట్ దాఖలు చేసిందని 'ది హిందూ' ఈ ఏడాది మేలో ఒక వార్త రాసింది.

మరొక వైపు, మయన్మార్‌లోని మెయితీ విప్లవ వర్గాలపై పోరు సాగించేందుకు కుకీ తీవ్రవాద వర్గాలకు భారతీయ భద్రత బలగాలు సాయం చేస్తున్నాయని ఎన్ఎస్‌సిఎన్ఐఎం మే 15న ఆరోపించింది. కుకీ తీవ్రవాద వర్గాలకు లాజిస్టిక్ మద్దతు ఇస్తూ నాగాలకు వ్యతిరేకంగా రక్తపాతంతో కూడిన ఘర్షణలో పాల్గొనేందుకు అనుబంధ బలగాలుగా కుకీలను భారతీయ భద్రత దళాలు వినియోగించుకుంటున్నాయని కూడా ఎన్ఎస్‌సిఎన్ ఐఎం ఆరోపించింది. మణిపూర్‌లో హింసాకాండను అణచివేచి, శాంతి స్థాపన కృషిలో బీరేన్ సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనప్పటికీ ఆ ప్రభుత్వంపై మోడీ ప్రభుత్వం సంపూర్ణ విశ్వాసం ప్రదర్శిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలోని భారతీయ భద్రత దళాలు కుకీ తీవ్రవాదులకు ఎందుకు సాయం చేస్తున్నాయి? మణిపూర్ హింసాకాండ వెనుక అనేక స్వప్రయోజక శక్తుల లోపాయికారీ పాత్ర ఉందని ఇది సూచిస్తోంది.

ఈ వివాదంలో సంబంధిత సంస్థల పాత్రను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి వాటిని వేరు చేసి చూడవలసి ఉంటుంది. వివిధ భౌగోళిక ప్రాంతాల మధ్య జనాభా విభజన, ఆధిపత్య భావంతో అధికారం కేంద్రీకరణ, ప్రాంతీయ పరిపాలన సమగ్రత అనే దానికి ముప్పు భావన, జాతుల గ్రూపుల్లో వివిధ మతపరమైన గుర్తింపుపై వ్యవస్థాగత లోపం ఆధారపడి ఉంది. మణిపూర్ జనాభాలో 51 శాతం మేర ఉన్న ప్రధానమైన హిందు వర్గం మెయితీలు రాష్ట్రంలో పది శాతం భూమిని మాత్రమే కలిగి



ఉన్నారు. మరొక వైపు జనాభాలో 40 శాతం ఉన్న, చాలా వరకు క్రైస్తవులైన కుకీలు, నాగాలు 90 శాతం భూమిని ఆక్రమించుకుని ఉన్నారు. తమ సంఖ్య అధికంగా ఉన్న కారణంగా మెయితీలు శాసనసభలో భారీ ప్రాతినిధ్య వాటా కలిగి ఉన్నారు. అది మెయితీ ఆధిక్యవాదాన్ని ప్రోత్సహిస్తోంది. మెయితీ ముఖ్యమంత్రులు 1990 నుంచి రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. అది కుకీలు, నాగాల్లో నిరసన పెరుగుదలకు దారి తీస్తోంది. రాజకీయ వ్యవస్థలో తమను చిన్నచూపు చూస్తున్నారని, తమకు తక్కువ ప్రాతినిధ్యం ఉంటున్నదని వారు భావిస్తున్నారు.

మణిపూర్ బడ్జెట్, అభివృద్ధి కార్యక్రమాల్లో అత్యధిక భాగం మెయితీ ఆధిక్యంలోని ఇంఫాల్ లోయ లక్ష్యంగా ఉంటున్నదని కూడా రాష్ట్రంలోని మైనారిటీలు పేర్కొంటున్నారు. మణిపూర్‌లో ఏళ్ల తరబడి సంఘర్షణలకు లక్ష్యంగా నాగాలు ఉంటున్నారు. కుకీ జో సమాజం ఆ తరువాత ఆ సంఘర్షణ బరిలోకి ప్రవేశించింది. ఎన్ఎస్‌సిఎన్ ఐఎంతో భూభాగం పరిమితి లేకుండా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మణిపూర్‌లో ప్రాంతీయ, పరిపాలన పరిధికి డిమాండ్ తలెత్తింది. 2001లో ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం)తో కాల్పుల విరమణ పొడిగింపు ఒప్పందంలో ఇతర అంశాలతో పాటు సరికొత్త క్లాజ్ : 'ఏ విధమైన భూభాగ పరిమితులు లేకుండా' అనేది చేర్చారు. ఇప్పుడు ఆ కాల్పుల విరమణ ఒప్పందం మణిపూర్ సహా నాగా నివాసిత ప్రాంతాలు అన్నిటికీ వర్తిస్తుంది.

అప్పటి అటల్ బిహారి వాజ్‌పేయి ప్రభుత్వం ఎన్ఎస్‌సిఎన్ (ఐఎం) తో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందం మణిపూర్‌ను, ముఖ్యంగా ఇంఫాల్ లోయను అగ్నికాష్టంలా మార్చింది. నిరసనలు మణిపూర్ వ్యాప్తంగా ప్రజ్వరిల్లాయి. జూన్ 18న అల్లరిమూకలు రాష్ట్ర శాసనసభ, ముఖ్యమంత్రి కార్యాలయం, అనేక రాజకీయ పార్టీల భవనాలు, ఎంఎల్ఎల అధికార నివాసాలు, ఇతర రాష్ట్ర సంస్థల భవనాలను దగ్ధం చేశాయి. అల్లరి మూకలను నియంత్రించేందుకు భద్రత దళాలు కాల్పులు జరపగా 18 మంది వ్యక్తులు మరణించారు. ఒప్పందంలో ప్రతిపాదించిన నాగాలిమ్ మ్యాప్ అసోం, అరుణాచల్‌ప్రదేశ్, మయన్మార్‌లోని ప్రాంతాలతో పాటు ఇప్పటి మణిపూర్ రాష్ట్రంలోని మూడింట రెండు వంతుల భాగానికి వర్తిస్తుంది. ప్రతిపక్షాల విమర్శలు, దేశంలో నుంచి, బయటి నుంచి ఒత్తిడి నేపథ్యంలో మణిపూర్‌లో ఘర్షణ జ్వాలలను ఆర్పివేయడంలో ప్రభుత్వ వైఫల్యానికి కారణం బిజెపి ప్రభుత్వ హిందుత్వ దృక్పథం, కఠిన వైఖరి కావచ్చు. కేంద్రం, జాతులపరంగా అధిక సంఖ్యాకుల మద్దతుతో ఆధిపత్య విధానాన్ని బీరేన్ సింగ్ ప్రభుత్వం అనుసరించడం అధికార పార్టీ అగ్నికి ఆజ్యంపోసేందుకు ప్రోత్సహించింది. అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింలను బంగ్లాదేశీ ముస్లింలుగా, అసోంలోని సదరు స్వదేశీ ప్రజల ఉనికికి ముస్లింలు అందరినీ బిజెపి ప్రభుత్వం ముప్పుగా ముద్ర వేయడాన్ని మణిపూర్‌లోని కుకీ జో సమాజానికీ వర్తింపజేశారు. అసోంలో ముస్లింలు, మణిపూర్‌లో కుకీల జనాభా అధిక వృద్ధికి సరిహద్దుకు ఆవలి నుంచి జనం వలస పెరుగుదల కారణంగా పేర్కొన్నారు. అయితే, ఒక నిర్దిష్ట జాతి గ్రూప్ వెనుకబడినతనం, తక్కువస్థాయి విద్య వల్ల జనాభా వృద్ధి చెందిందని నిపుణులు చెబుతున్నారు. అక్రమ వలసను కారణంగా తోసిరాజనలేం, కానీ ఆ రెండు సందర్భాల్లో అంత అధిక జనాభా వృద్ధికి ఆ అంశానికి కారణం కాదు.

కుకీ మెయితీ వివాదం పరిహరణకు బహుముఖ దృక్పథం, సంబంధిత వ్యక్తులు అందరి సమష్టి కృషి అవసరం. ఈశాన్య ప్రాంతంలో జాతుల సామాజిక సంఘర్షణను అర్థం చేసుకోవడానికి దాని చరిత్రను, విశ్లేషణాత్మక భావనను కూలంకషంగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. కేంద్ర హోమ్ శాఖ మంత్రి ఇటీవల చెప్పినట్లుగా ఆ ఘర్షణలను కేవలం శాంతి భద్రతల పరిస్థితిగా కేంద్రం పరిగణించింది. జాతివర్గాలు, ఉపవర్గాల మధ్య అస్తిత్వాలు, హక్కుల స్పష్టీకరణలో వైరుధ్యాలు ఉన్నాయి. నాగాలు, కుకీల మధ్య, కుకీలు, మెయితీల మధ్య, తుదకు మెయితీ, కుకీజో గ్రూప్ మధ్య అనేక జాతుల పరమైన ఘర్షణలకు తక్షణ కారణాలుగా కనిపిస్తున్నాయి. మెయితీ పంగల్ మైతై (ముస్లిం మెయితీ) ఘర్షణ అందుకు ఒక ఉదాహరణ. మణిపూర్‌ల 1993లో మెయితీ పంగల్ ఘర్షణ వల్ల సుమారు 100 మంది మరణించగా, అనేక మంది నిర్వాసితులయ్యారు. తౌబాల్ జిల్లాలోని లైలాంగ్ ప్రాంతం లో మెయితీ వర్గాలు ముస్లిం నివాసాలు, వ్యాపార సంస్థలపై దాడులకు ఆ ఘర్షణ దారి తీసింది.

అటువంటి మరొక తెగల మధ్య ఘర్షణ 1997 98లోని కుకీపైతే లేదా కుకీ జోమి ఘర్షణ. దానిలో 352 మందికి పైగా మరణించగా 13వేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. ఉమ్మడి భౌగోళిక ప్రాంతంలో కలసి నివసిస్తున్న జాతుల, గ్రూపుల మధ్య సాంఘిక, రాజకీయ అధికారం పంపకంలో తీవ్ర అసమతుల్యతను మనం అర్థం చేసుకోకుంటే, నార్కో టెర్రరిజంపైన, సంఘర్షణలకు వెలుపలి అత్యధునాత అసాల్ట్ రైఫిల్స్‌పైన దృష్టి కేంద్రీకరిస్తుంటే, సంఘర్షణలను పరిష్కరించి మణిపూర్‌లో ప్రశాంతతను తీసుకురావడం అసాధ్యం.

అన్ని జాతుల గ్రూపులు, వాటి రాజకీయ సంస్థల ప్రమేయంతో సాంఘిక చర్చను ప్రభుత్వం ప్రోత్సహించవలసి ఉంటుంది. కఠిన వైఖరి లేకుండా సంప్రదింపులతో ఒప్పందం సాధించడం జీవన ప్రదేశంలో ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తుంది. సంఘర్షణకు దిగుతున్న వర్గాలు అన్ని సమాజాల శాంతియుత సహజీవనానికి ఏకైక మార్గం అహింసాయుత సంఘర్షణ అని గ్రహించాలి. మనం ఎక్కడికి వెళుతున్నామో ఎంచుకునే విజ్ఞత మనకు ఉండాలి. మీరు ఎక్కడికి వెళుతున్నదీ మీకు తెలియకపోతే ఏ రోడ్డు అయినా మిమ్మల్ని అక్కడికే చేరుస్తుందని ఇంగ్లీష్ రచయిత, కవి లూయిస్ కరోల్ అంటారు. మణిపూర్‌లో పునరావృతం అవుతున్న హింసాకాండ అటువంటి రోడ్డు మీదుగా సాగుతోంది.

# ఇందుగలడు..అందు లేడని లేదు..సర్వం అదానీ!

రాజకీయంగా దేశంలో రెండవ అతి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో భారీ విజయ సాధించటంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సహాలు జరుపుకుంటున్నాయి. ఇదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీకి అదానీ వ్యవహారం తల నొప్పిగా మారింది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి గత కొన్నేళ్లుగా అదానీ విషయంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికాలో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు నమోదు కావటంతో ఇక్కడ ప్రధానీ మోడీ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్లమెంటులో దీనిపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించింది. ఈ గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదాపడ్డాయి, తగిన వివరణ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అదానీ విషయంలో ప్రభుత్వ తీరును ఆప్, తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర పార్టీల ఎంపీలూ తప్పుబట్టారు.

అదానీ కంపెనీలు కేంద్ర బిందువుగా గత నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయం అదానీ వ్యవహారం చుట్టే నడుస్తోంది. ఏపీ, తెలంగాణలో ఇప్పుడు ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పత్రికా సమావేశంలో.. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం విరాళం సేకరించడంపై కొందరు పాత్రికేయులు రాహుల్‌గాంధీని అడిగారు. ఒకపక్క సీఎం రేవంత్‌రెడ్డి విరాళాలు సేకరిస్తుంటే.. మరోపక్క మీరు ఎలా అదానీ తప్పులను ప్రశ్నిస్తారని రాహుల్ వద్ద ప్రస్తావించారు. ఇది తెలంగాణలో చర్చనీయమైంది. అదానీ విషయంలో తను గతంలోనే నేను వివరణ ఇచ్చానని... రాహుల్ కూడా అదానీపై తన పోరాటాన్ని విస్పష్టంగా ప్రజలకు వెల్లడించారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏదైనా అంశంలో టెండర్లు పిలిస్తే.. అదానీనే కాదు.. అంబానీ, టాటా, బిర్లా వంటి వారు ఎవరైనాసరే.. నిబంధనల ప్రకారం ఆ టెండర్లను దక్కించుకుంటే.. వారికి రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పదే పదే అదానీ విరాళం వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది.

దీంతో సీఎం రేవంత్ రెడ్డీ గులాబీ నేతలపై ఎదురుదాడికి




దిగారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు చాలానే ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అంతే కాదు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఇస్తాన న్న రూ.100 కోట్ల విరాళాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని సీఎం ప్రకటించారు. పక్క రాష్ట్రాలు, దేశాల్లో అదానీ గ్రూప్ కంపెనీల విషయంలో జరుగుతున్నవివాదానికి.. తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. క, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా అదానీ–జగన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంపై అధికార టీడీపీ ఎలా వ్యవహరిస్తుంది అనేది ఆసక్తిని కలిగిస్తోంది. రాష్ట్రంలో జగన్ రాజకీయ ప్రత్యర్థి కాగా..కేంద్రంలో బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మెడీ, అదానీ అత్యంత సన్నిహితులు అనే విషయం

బహిరంగ రహస్యమే. ఇప్పుడు దీనిపై పార్లమెంట్లో టీడీపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాల్సి వుంది. కాగా. అదానీతో ఒప్పందానికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్నారని లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. లక్ష కోట్ల భారం పడుతుందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా దీనిపై విమర్శలు చేసిన తెదేపా నాయకులు ఇప్పుడు నోరెత్తకపోవటం విచిత్రంగా ఉంది. ఒప్పందంలో రూ. 2,029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ. 1,757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయవిభాగం తేల్చిన విషయం తెలిసిందే. యూనిట్ రూ. 1.99కు వచ్చే విద్యుత్తును రూ. 2.49 చొప్పున కొనడానికి ఎందుకు ఒప్పందం చేసుకున్నారనేది ఆరోపణ. టీడీపీ సర్కార్ జగన్‌పై కనీస విచారణకు సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మౌనం వీడి జగన్‌పై చర్యలు తీసుకోవాలి.

మరోవైపు, అదానీ కేసులో ఇప్పుడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీతో పాటు ఆయన సోదరుడి కుమారుడు సాగర్ అదానీకి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (యూఎస్ ఎస్ఈసీ) సమన్లు జారీ చేసింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను పొందడానికి రూ.2,200 కోట్లు లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమకు వివరణ ఇవ్వాలని కోరింది. 21 రోజుల లోపు సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే తీర్పు వ్యతిరేకంగా వెలువడుతుందని యూఎస్ ఎస్ఈసీ హెచ్చరించింది. అదానీ వ్యవహారంలో ఆరోపణలు రుజువైతే..ఇటు ప్రజాకోర్టులో కూడాచాలా మందికి శిక్షలు తప్పవు!!

# ప్రభుత్వాలపై ఎందుకింత వ్యతిరేకత!

ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్నికలు జరిగిన పది ప్రధాన దేశాల్లో ఓటర్ల ఆగ్రహమే ఫలితాల్లో కనిపించింది. అమెరికా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, సోలమన్ ఐలాండ్స్, తైవాన్, ఇండోనేసియా... తో పాటు ఈ ఏడాది మరో 50కి పైగా దేశాల మధ్యా ఓ అరుదైన సారూప్యత ఏర్పడింది. అది, ఈసారి ఎన్నికలకు వెళ్లిన దేశాల్లో 80శాతం ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. ఈ ఏడాది 70కి పైగా దేశాలు ఎన్నికల పరీక్షకు నిలవడంతో 2024ను ప్రజాస్వామ్య సంవత్సరంగా అభివర్ణించారు. భారత్, అమెరికా, యూకే, యూరోపియన్ యూనియన్, జపాన్, రష్యాలాంటి అనేక చోట్ల ఈ ఏడాది ఎన్నికలు జరిగాయి. అంటే... ప్రపంచ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది తమ మనసులో మాట వినిపించే సంవత్సరంలా నిలిచిందీ 2024. అయితే ఈ దేశాల్లోని మానవాళి మాత్రం తాము 'బతకలేకపోతున్నాం... పరిస్థితులను మార్చండి... పాలనను మెరుగు పర్చండి' అని నినదించింది. ఖండాలు, దేశాలు, పార్టీలు, నాయకులు, సంస్కృతులు వేరైనా అన్ని దేశాల్లోనూ ప్రజల రియాక్షన్ ఒక్కటే. అమెరికా నుంచి ఇండోనేసియా దాకా ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల తీర్పుల అంతరార్థం ఇదే! మరికొన్ని రోజుల్లో సంవత్సరం ముగుస్తున్న దశలో... అనేక దేశాల్లో ఎన్నికలు ముగిశాయి. వీటిలో కేవలం 20శాతం దేశాల్లో మాత్రమే పార్టీలు అధికారాన్ని నిలబెట్టుకున్నాయి. మిగిలిన అన్ని చోట్లా అధికారంలో ఉన్నవారికి ప్రజలు చుక్కలు చూపించారు. వ్యతిరేక ఓటుతో గ్గదె దించారు. యూకేలో దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీని ఇంటికి పంపించారు. న్యూజిలాండ్‌లో లేబర్ పార్టీ, జపాన్‌లో ఎల్‌డీపీ, దక్షిణాఫ్రికాలో ఏఎన్‌సీ, తాజాగా అమెరికాలో డెమొక్రాట్లను తిరస్కరించారు. దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా పార్టీ ఏఎన్‌సీ... తొలిసారి ఘోర పరాజయం పాలైంది. అమెరికాలో అధికారంలో ఉన్న పార్టీ వరసగా ఓడిపోవటం వందేళ్లలో ఇదే తొలిసారి. ఒబామా తర్వాత డెమొక్రాట్లు, ట్రంప్ తర్వాత రిపబ్లికన్లు, మళ్లీ ఇప్పుడు బైడెన్ తర్వాత డెమొక్రాట్లు ఓడిపోయారు. నాలుగేళ్ల కిందట వద్దనుకున్న, అనేక



కేసులు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌నే మళ్లీ అమెరికా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారంటే వారిలో ప్రస్తుత ప్రభుత్వ తీరుపై ఎంత వ్యతిరేకత గూడుకట్టుకుందో తెలిసిపోతోంది. ఒడాల సరిహద్దులను చెరిపేసుకొని ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ఈ ట్రెండ్ చెబుతున్నదేంటి? భౌగోళిక రాజకీయాలు, యుద్ధాలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, వలసలు... అన్నీ కలిసి రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, అస్తవ్యస్త పరిస్థితులను సృష్టిస్తున్నాయి. అవి అన్ని దేశాల్లోనూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు ఉద్యోగాలు ఊడుతుండటం, జీతాలు తగ్గుతుండటం... ప్రజలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఫలితమే ప్రభుత్వాలపై వ్యతిరేకత! ప్రపంచవ్యాప్త వ్యతిరేకత! మరి కొత్త నాయకత్వాలు ప్రజల తీర్పును ఎంతవరకు గౌరవిస్తాయనేది చూడాల్సివుంది.



## నూతన కమ్యూనిటీ భవన నిర్మాణంకు కృషి

**- కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి**

**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 27:**
హయత్ నగర్ పాత గ్రామంలోని అన్మగల్ బస్తీలో బుధ వారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బస్తీ వాసులతో కలిసిపర్యటించి బస్తీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పాత హయత్ నగర్ బస్తీ లో ఉన్న పార్క్ లో సరైన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో బస్తీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, వీలైనంత త్వరగా పార్క్ అభివృద్ధి పనులను చేపట్టాలని కార్పొరేటర్ కు విన్నవించారు. అలాగే బస్తీ వాసుల అవసరాల కొరకు బస్తీ లో నూతన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం ను చేపట్టాలని, బస్తీలోని పలు సమస్యలను కార్పొరేటర్ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, వెంటనే స్పందించి అతిత్వరలోనే కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, సంబంధిత అధికారులతో సమీక్షించి పార్క్ అభివృద్ధి పనులను కూడా చేపడతామని జీవన్ రెడ్డి బస్తీ వాసులకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్మగల్ హయత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెనిగె కుమార్ ,సంక్షేమ సంఘం సభ్యులు బోడ రవి, బోడ యాదయ్య , దుబ్బాక యాదగిరి,గంగాని నాగేష్ గంగాని శ్రీను ,జెనిగే గిరి,బోడ శ్యామ్ , జెనిగె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ మృతి పట్ల సీపీఐ నేతల సంతాపం

**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, నవంబర్ 27:**
సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ విద్యార్థి నాయకుడు పోటు ప్రసాద్ అకాల మరణం పట్ల సీపీఐ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బుధ వారం మార్నింగ్ వాక్ లో గుండె పోటుతో మరనించరాని ఆయన మృతి పార్టీ. ప్రజలకు తీరని లోటు అన్నారు. ప్రసాద్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ



అబ్దుల్లాపూర్ మెట్టు మండల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జోహార్లు అర్పించారు . ఈ కార్య క్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాది రెడ్డి ,సిపిఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, ప్రసాద్, మధు, పుల్లయ్య, నిరంజన్, సైదులు, యాదగిరి, వినోద్ నాయక్, శ్రావణి, పార్వతి, నవీన్ పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పిఏసి చైర్మన్ గాంధీ

**వెలుతురు, శేరిలింగంపల్లి. నవంబర్ 27:**
"కల్యాణ లక్ష్మి .షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 173 మంది లబ్ధిదారులకు 1,73,20,068/-ఒక కోటి డెబ్భై మూడు లక్షల ఇరవై వేల అరవై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు శేరిలింగంపల్లి ఎంఎల్ ఏ,పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి




గాంధీ అందజేశారు. కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 173 మంది లబ్ధిదారులకు 1,73,20,068 రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి చెక్కుల పంపిణీ చేసిన ఆరెకపూడి గాంధీ, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు. ప్రజాప్రతినిధులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజోల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఎన్‌సిసి 76 దినోత్సవ వేడుకలు

**29 యూనిట్ల రక్త దానం చేసిన ఎన్‌సిసి విద్యార్థులు, రంజోల్ పరిసర ప్రజలు**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని రంజోల్ లోగల శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు 76వ ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 21 నుండి 26వ తేదీ వరకు






అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా 1వ రోజు చెట్ల పెంపకం 2వ రోజు వ్యర్థ పదార్థాల నిర్వహణ 3వ రోజు అనాథాశ్రమ సందర్శన 4వ రోజు రక్తదాన శిబిరం, చివరిగా ఎన్‌సిసి పాట, ఎన్‌సిసి ప్రతిజ్ఞతో ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు ముగిశాయి. రక్తదాన శిబిరంలో కళాశాల విద్యార్థులు మరియు రంజోల్ పరిసర ప్రజలు 29 యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సువర్ణ లత మరియు ఎన్‌సిసి ఏఎన్ఓ అధికారి లెఫ్టినెంట్. కె. సంతోషి తెలిపారు, ఈ కార్యక్రమంలో అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యాదవ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

**- శ్రీకృష్ణ భారతీయ యాదవ సేవా సమితి డిమాండ్**




**ఖైరతాబాద్ వెలుతురు నవంబర్ 27:**
బుధవారం రోజున శ్రీకృష్ణ భారతి యాదవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాటం నరసింహ యాదవ్ గారి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. యాదవ కమ్యూనిటీ ఎదుర్కొంటున్న సమస్యల పైన మాట్లాడటం జరిగింది. తర్వాత బీసీ కమిషనర్ ను కలిసి మెమొరాడం సమర్పించాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిటీ అధ్యక్షులు రాజేష్ యాదవ్ గారు, వినోద్ యాదవ్ గారు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు. మహేష్ యాదవ్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మల్లేష్ యాదవ్ గారు అఖిల భారత యాదవ మహాసభ సిటీ ఉపాధ్యక్షులు. తొండ ఆదినారాయణ యాదవ్ గారు స్టేట్ సెక్రటరీ. శెట్టి ప్రదీప్ యాదవ్ గారు ట్రెజరర్. అరుణ్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వీరందరికీ ధన్యవాదాలు.

పూర్వకాలంలో ఎంతో ఘనంగా గౌరవంగా బ్రతికిన యాదవులు ఈ రాష్ట్రంలో అత్యంత దయనీయమైన జీవితం గడుపుతున్నారు. ప్రస్తుత కాలంలో యాదవులు పాల వ్యాపారులుగా గొర్రెలు, బర్రెల పెంపకం దారులుగానే బ్రతుకులు కొనసాగిస్తున్నారు. కానీ కాలక్రమేనా ప్రభుత్వాల అనుచిత నిర్ణయాల వలన మైదానాలు అడవులు వరికి వేయబడి యాదవులకు చెందిన పశువులకు మేత కరువైంది. పాల వ్యాపారం చేసే యాదవులకు పశు గ్రాసం కూడా కొనలేని దీనస్థితికి చేరుకున్నారు ఎంతో ఖరీదైన గేదెలపై ప్రభుత్వం ఉచిత వైద్య సహాయం కూడా అందివ్వలేక పోతుంది

యాదవ బిడ్డలకు జిల్లా కేంద్రాలలో గాని తెలంగాణ ముఖ్య నగరాలలో గాని ఎక్కడ వసతి విద్యా గృహాలు లేవు అన్ని కులాలకు హాస్టల్స్ మరియు మ్యారేజ్ హాల్ అందుబాటులో ఉన్నాయి. ఒక్క యాదవులకు తప్ప

స్వాతంత్రం వచ్చిన నుండి అన్ని ప్రభుత్వాలు యాదవుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ వారి అభివృద్ధికి ఎటువంటి బాటవేయు లేకపోయాయి. నిర్లక్ష్యానికి గురైన యాదవులు తమ అభివృద్ధి కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు.

కావున యాదవులను బిసి డి నుండి బీసీ బీలో చేర్చి యాదవ యువతకి నైపుణ్య కేంద్రాలు ఏర్పరచి వారికి సబ్సిడీ రుణాలు యాదవ కార్పొరేషన్ ద్వారా ఇప్పించాలి. గేదెలలో పాల వ్యాపారం చేసే యాదవులకు సబ్సిడీపై కరెంటు నీరు పశుగ్రాసము. అందించాలి యాదవులకు ప్రభుత్వాలు ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా అమలు చేయడం లేదు కావున ప్రభుత్వం వెంటనే యాదవుల అభివృద్ధికి పథకాలు ప్రవేశపెట్టాలని కోరుతున్నాము.






## లింగ నిర్ధారణ ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-3366

- టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ ఫ్లెక్సీ ని ప్రతి అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయాలి
- పిసీ అండ్ పిఎన్డిటి 78 కొత్త మరియు రెన్యువల్ దరఖాస్తులకు ఆమోదం
- అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించండి
- ఆస్పత్రులకు చెక్ లిస్ట్ పెట్టి మార్కులు ఉన్న ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలి
- లింగ నిష్పత్తి పై సెన్సిటైజేషన్ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించాలి
- గైనలజిస్ట్ మరియు రేడియాలజిస్టులకు పిసి అండ్ పిఎన్ డిటి చట్టం మరియు నియమాలపై ఓరెంటేషన్ శిక్షణ ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 27:**
జిల్లాలోని ఆసుపత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గర్భస్థ పిండ ప్రక్రియ లింగ నిర్ధారణ చట్టంపై (జిల్లాస్థాయి బహుళ సభ్యుల సముచిత అధికార కమిటీ) జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-3366 ను ప్రారంభించారు. అనంతరం ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య, ఆరోగ్య అధికారుల కరదీపిక ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆస్పత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు దృష్టికి వస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్1800-599-3366 కు ఫిర్యాదు చేయాలని అన్నారు.

లింగ నిర్ధారణ పై సోమవారం నుండి శనివారం వరకు కార్యాలయ పని వేళలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలవరకు ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ ఫిర్యాదుల టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లలో ప్రదర్శించాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు.

డిసెంబర్ నెలలో జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరును, తనిఖీ పర్యవేక్షించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

అన్ని ప్రభుత్వ కళాశాలలో లింగ నిష్పత్తి, లింగ వివక్షతపై అవగాహన సదస్సులు ప్రణాళికతో మార్చ్ 2025 వరకు నిర్వహించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో తనఖీ సమయంలో నిర్దిష్ట ప్రశ్నావళి వంద మార్కులకు తయారుచేసి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని, పాటించని స్కానింగ్ సెంటర్ల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్ రెన్యువల్, కొత్తవి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసిన 78 స్కానింగ్ సెంటర్ లకు అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ఓ ఈ వెంకటాచారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి
పి. అరుణకుమారి, అడిషనల్ డీసీపీ జి.మనోహర్, డి ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జె.వెంకటి డిపిఆర్ఓ కలీం, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ పి.జయమాలిని, డాక్టర్ అంజయ్య, యాక్షన్ ఎయిడ్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి వందన, మాస్ మీడియా అధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో ఘనంగా బ్రూస్‌లీ జయంతి వేడుకలు

**వెలుతురు,హయత్ నగర్ , నవంబర్ 27:**
పపంచ కరాటే దేవుడు బ్రూస్ లీ 84వ జయంతి వేడుక ( నవంబర్ 27)సందర్భంగా హయత్ నగర్, భాగ్యలతకు చెందిన టైగర్స్ కుంగ్ పూ కరాటే అకాడమీ ఆధ్వర్యం లో ఘనంగా వేడుకలను కరాటే శిక్షణ మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్ తన శిక్షణా తరగతుల విద్యార్థుల తో కలిసి నిర్వహించారు. బ్రూస్ లీ అంటేనే కరాటే అని అందరికీ తెలిసిందే.

ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు చాలా మంది విద్యార్థులు కరాటే శిక్షణ పొందుతున్నారని శివ గౌడ్ తెలిపారు. కాగా బ్రూ సెలీ తనకు గురువు లేకుండానే కుంగ్ పు, కరాటే మహా మహామాహులని మట్టి కరిపించి ఆయుధం, లేకుండా



కరాటే యుద్ధ కలను నేర్చుకోవడం వలన ఎంతో ఎత్తుకు ఎదిగిన ప్రపంచ ప్రజలందరి ఆరాధ్యుడు ఆయాడని శివ గౌడ్ తెలిపారు . కరాటే యోధుడు బ్రూస్ లీ జయంతి వేడుకలను శిక్షణ విద్యారుద్ధులతో కలిసి జరుపు కోవడం సంతోషంగా ఉందని మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్అన్నారు, నేడు విద్యారుధులకు చదువుతోపాటు మార్షల్ కూడా చాలా అవసరము ఆరోగ్యము, క్రమశిక్షణ, ఆత్మరక్షణ శరీరకంగా,మానసికంగా మంచి మేధస్సు గుండె ధైర్యము ఎంతగానో ఉపయోగపడుతుందని మాస్టర్ ఎం శివ గౌడ్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కె బాలాజీ, విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ

**విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలి**


**సమగ్ర సర్వే వివరాలు తప్పులు లేకుండా ఆన్లైన్లో చేర్చాలి**

**- ఆర్డీవో మహిపాల్**

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 27:**
మండల కేంద్రమైన కొల్చారం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది, కూరగాయల నిలువ గది, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్ సత్యవతికి సూచించారు. మరుగుదొడ్లకు డోర్లు బిగించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగించి శు భ్రపరచాలన్నారు. అనంతరం



ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, సమగ్ర సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్న పనితీరును పరిశీలించారు. సర్వే వివరాలలో తప్పులు దొరలకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఆర్ ఐ ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**ఉప్పల్, వెలుతురు:**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.. ఈ మేరకు చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్ ఆధ్వ ర్యంలో నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో కేక్‌కట్ చేసి ఎమ్మెల్యేకు పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం శాలువా కప్పి సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తన పుట్టినరోజు సందర్భంగా తన మీదున్న అభిమానంతో పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొంద్ర రాములు, పొడిశెట్టి కృష్ణ, దేవుళ్ళ పురుషోత్తం, మాస శేఖర్, వజ్జల ఆంజనేయులు, నక్క సుందర్, రామచందర్, పడిగం రాంనరసయ్య, మామిడి పోచయ్య, శ్రీనివాస్ రావు, అనుముల వీర, పవన్ కుమార్, లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పోటు ప్రసాద్ మరణం నాకు తీరని లోటు

## - కూనంనేని సాంబశివరావు





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 27:** ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఏఐటీసీ నాయకులు కామ్రేడ్ పోటు ప్రసాద్ అకస్మాత్తుగా వాకింగ్ లోనే 60 సంవత్సరాలు నిండకుండానే మరణించడం చాలా దురదృష్టకరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఏఐఎస్ఎఫ్‌లో పనిచేసి విద్యార్థి ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా పోటు ప్రసాదు కీలకంగా పనిచేశారు. హైదరాబాదులో జరిగిన విద్యుత్ ఉద్యమం పోరాటంలో పోలీసుల దెబ్బలు, గుర్రాలతో తొక్కించి గాయ పరిచినా ఆ రోజుల్లో ధైర్యంగా పోలీసులని ఎదుర్కొని అరెస్ట య్యారు. అలాగే భూ సమస్య పైన కామ్రేడ్ నారాయణ, కామ్రేడ్ రాఘవులు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఖమ్మంలో భూ పోరాటంలో పాల్గొని పోలీసులతో దెబ్బలు తిని రక్తం కారుతున్నా వెనుతిరగకుండా నిలబడ్డాడు. కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావు, కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు, కామ్రేడ్ చౌదరికి, నాకు అత్యంత సన్నిహితుడు. రాష్ట్ర పార్టీ సమావేశాలలో కీలకమైన అంశాల పైన చక్కగా విశ్లేషణ చేసి మాట్లాడే మేధావి కామ్రేడ్ పోటు ప్రసాద్. ఖమ్మంలో పార్టీ స్టడీ సర్కిల్ పెట్టి అనేకమందికి పార్టీ పట్ల, ఇతర విద్య అంశాల పట్ల అవగాహన కల్పించడంలో, ఇప్పటికీ విద్యార్థి యువజన సంఘాలకు దిశా దశ నిర్దేశించడంలో చురుకుగా పాల్గొంటున్నాడు. నల్గొండ జిల్లా రంగాపురంలో పోటు ప్రసాద్ గారు పుట్టారు.ఆయన తండ్రి రాఘవయ్య అనేక సంవత్సరాలు జైలు జీవితం అనుభవించారు. అనేక కేసుల్లో ఇరికించబడ్డారు. పోటు ప్రసాద్ నాయనమ్మ ఎర్రమ్మ తెలంగాణ రజాకార్లు, పోలీసులు పెట్టిన బాధలకు ఊరు విడిచి ఆంధ్రాలో తల దాచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమె చాకలి ఐలమ్మ లాగా వీర వనిత. వారి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీని వదలకుండా ఉన్నారు. ఆస్తులు అన్ని కరిగిపోయినా ఉత్తమ కమ్యూనిస్టు గానే ఉన్నాడు ప్రసాద్. ఆయన అక్క పోటు కళావతి పార్టీలో కీలకంగా పనిచేస్తూ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా పనిచేసింది.

మహిళా సమైక్య ఉద్యమంలో కీలకంగా పాత్ర పోషిస్తుంది. ప్రసాద్ అన్నా తమ్ముడు ఆయన మేనకోడలు అందరూ కూడా కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ యాక్టివ్ గా పాల్గొంటున్నారు. పార్టీ ఎలాంటి కార్యక్రమం చేసిన వారి కుటుంబం మొత్తం ముందుంటుంది.

అటువంటి ప్రసాదు రెండుసార్లు గుండె ఆపరేషన్ చేయించుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మునిగిపోయి చనిపోవడం బాధాకరం. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా పట్టుదలతో కర్తవ్య దీక్షతో నిర్వహించే ఉత్తమ కమ్యూనిస్టు పోటు ప్రసాద్. పుస్తకాలు చదవడం, విషయాలపై అవగాహన పెంచుకోవడంలో మంచి అధ్యయనశాలి. సైదాంతిక సమస్య వచ్చినప్పుడు చాలా గొప్పగా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఇతరులకు చెప్పి ఒప్పించడంలో ఎంతో నేర్పరి. పోటు ప్రసాద్ మరణం నాకు తీరని లోటని, ఆయనకు నా విప్లవ జోహార్లని తెలిపారు.



# బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 27:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమాన్ని ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, న్యాయవాది రాఘ వేంద్ర నాయక్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైం గురించి వివరించారు. బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యాంగా ఉంచబడతాయని తెలియ జేసారు. బాల్య వివాహ నిరోధకతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరకు రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 27:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, న్యాల్కల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బిక్షపతి సహాయ వ్యవసాయ సంచాలకులు, లావణ్య, డా. విజయ్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ విస్తరణ అధికారి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు పరిపక్వ దశలో ఉన్నటువంటి చెరకు మరియు చెరకు నాట్లు వేసుకోబోయే రైతులకు పలు సూచనలు చేశారు. చెరకు నరకాలంటే పక్వవదశ పూర్తి అయినటువంటి చెరకు అధిక బరువు, చెరకు తూకం ఎక్కువగా వస్తుంది. చెరకు బరువు తగ్గి మరియు రస నాణ్యతలో తరుగు కనబడుతుంది. చెరకు పక్వానికి వచ్చినది గుర్తించాలంటే ఆకులు పసుపు రంగుగా



మారటం కొత్తగా వచ్చే మొవ్వు ఆకులు ఆగిపోవుట, అదేవిదంగా శాస్త్రియంగా చూడాలంటే చేతి Refractometer చూసినట్లయితే, పై సగబాగం, క్రింది సగబాగం పరిక్షించినప్పుడు దానిలోని చక్కర శాతం సమానంగా గమనించినపుడు పక్వతకు వచ్చిందని నిర్ధారిస్తాం. రైతులు వాళ్ళ నెలలకు మరియు ప్రాంతానికి సరిపడిన రకాలను సాగు చేసినపుడు మంచి దిగుబడి రావడానికి సూచిస్తుంది. శాస్త్రీయత లేని రకాలను చీడపిడల బారినపడి, శాస్త్రవేత్తలు మరియు అధికారుల సలహా మేరకు యాజమాన్య పద్ధతులు పాటించాలి. వేరులదెపురుగు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లో జీవ రసాల మందులు వాడి లద్దె పురుగును నివారించుకోవచ్చు. చెరకు పంటకు పోటాష్ ఎరువు చాలా కీలకం, దీని వల్ల రోగనిరోధక శక్తి పెరిగి గడ బరువు పెరగడానికి అస్కారం ఉంటుందని తెలిపారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎస్డీఎఫ్ నిధులతో డబుల్ బెడ్రూం కాలనిలో బోర్ వెల్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 27:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో నూతనంగా వెలసిన డబుల్ బెడ్రూం కాలనిలో ప్రజలకు తాగు నీటి కష్టలు ఎదురవుతున్నాయనే విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు అధికారుల దృష్టికి తీసుకోని పోవడంతో స్పందించిన ప్రభుత్వ అధికారులు డబుల్ బెడ్రూం కాలనిలో ఎస్డీఎఫ్ నిధులతో బోర్ వేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు నూతన కాలనీ వాసుల తాగునీటి సమస్యను పరిష్కరిస్తూ బోర్ వెల్ వేయించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



గతంలో ఇదే విషయమై తాము అధికారుల దృష్టికి తీసుకెళ్లినమని వారు స్పందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. తమ కాలనిలో ప్రజలకు నీటి కటకటను తొలగిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకున్న అధికారులకు, గ్రామనికి చెందిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దిగ్వాల్ గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ముదస్సిర్, దిగ్వాల్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# నూతన గురుకుల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### దేశంలోనే సర్వేలు పాఠశాలకు ఉన్నతమైన చరిత్ర ఉంది : బడి గుడితో సమానం

### డబ్బులు చాలా మంది సంపాదిస్తారు కానీ చదువుకున్న వ్యక్తికి ఉన్న గౌరవం ఉండదు

### తెలంగాణ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ 300 కోట్ల రూపాయలతో ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి.

**సంస్థాన్ నారాయణపూర్ మండలం, వెలుతురు నవంబర్ 27:** సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవన సముదాయం ను ప్రారంభించడానికి ముఖ్య అతిధిగా మునుగోడు శాసనసభ్యుడు



కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి గురుకుల పాఠశాల యాజ మాన్యం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం గురుకుల పాఠశాల ఆవిర్భవకుడు, స్థలదాత మద్ది నారాయణరెడ్డి విగ్రహంతో పాటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,వల్లభాయ్ పటేల్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.నూతన పాఠశాల భవన సముదాయాలను 18.61 కోట్ల రూపాయల వ్యయంతో, 1 కోటి రూపాయల వ్యయంతో ఫర్నిచర్‌ను కలిగిన నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బడి గుడి తో సమానం. మద్ది నారాయణరెడ్డి తన గొప్ప మనసుతో 44 ఎకరాల స్థలం ఇచ్చి గొప్ప మనసు చాటుకున్నాడు.దివంగత మజీ ప్రధానమంత్రి, మాజీ ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు చేతుల మీదుగా ఈ మునుగోడు నియోజక వర్గంలో ఈ స్కూల్ ప్రారంభం కావడం మన అదృష్టంగా భావించాలి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బహుశా భారతదేశం లోనే మొట్టమొదటి గురుకుల పాఠశాల సర్వేలు గురుకుల



పాఠశాల.దేశంలోనే సర్వేలు పాఠశాలకు ఉన్నతమైన చరిత్ర ఉంది. ఎంతో మంది పేద విద్యార్థులు, కులాల మతాలకు అతీతంగా ఉండాలంటే విద్య అనేది అవసరం.చదువుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించొచ్చు రాజకీయ నాయకులు, కలెక్టర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు కావచ్చు.చదువు ఒక ఆయుధం దాన్ని ఎవరు దొంగలించలేరు. డబ్బుతో గౌరవం రాదు,విద్యతోనే వస్తుంది.

డబ్బులు చాలా మంది సంపాదిస్తారు కానీ చదువుకున్న వ్యక్తికి ఉన్న గౌరవం ఉండదు. చదువు అనే ఆయుధంతో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ అభివృద్ధిలో, సమాజంలో అన్ని రంగాల్లో ఈరోజు చదువుకున్న వ్యక్తులు రాణించగలుగుతారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో విద్య కోసం కృషి చేస్తుంది. పాఠశాలల్లో ప్రపంచ స్థాయి విద్యా ప్రమా ణాలు పాటించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపనలో భాగంగా మునుగోడు వద్ద 300 కోట్ల రూపాయల తో శంకుస్థాపన చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల కోసం



విద్యార్థుల కోసం కార్పోరేట్ స్కూల్ లను తల దన్నేలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తాం.సర్వేల్ పాఠశాల ఆవరణలో త్వరలోనే ఇంకో డార్మెటరీ హాల్‌ను నిర్మిస్తాం అన్నారు. పిల్లలం దరూ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విద్యను కొనసాగించాలి. కొత్తగా నిర్మించబోయే డార్మెటరీ హాల్ ను ప్రత్యేకంగా నేనే డిజైన్ చేయించి శాశ్వతంగా నిలిచేలా చేస్తన్నారు.సర్వేల్ పాఠశాలలో 1000 మంది విద్యార్థులు చదివేలా తీర్చిదిద్దాలి.మునుగోడు నియోజకవర్గంలో మండలానికి 5 పాఠశాలల చొప్పున 30 స్కూల్‌లను నిర్మించేలా కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎం.ఆర్.ఓ, ఎంపీడీఓ, కాంగ్రెస్ నాయ కులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి

### హాస్టల్ దుస్థితిపై కనీస సమీక్ష పెట్టలేదు

### విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### హెూం శాఖ మంత్రి నియమించాలి

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నియమించాలి

### బీఆర్ఎస్వీ ములుగు జిల్లా నాయకులు దుర్గం రాజ్ కుమార్



**వెలుతురు, ఏటూరునాగారం, నవంబరు 27:** విద్యార్థుల మరణాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ములుగు జిల్లా నాయకులు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు 48 మంది విద్యార్థులు చనిపోయారు కానీ నిమ్మకు నీరు పెట్టినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వాదిస్తుంది విద్యాశాఖ మంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల బాధలు కూడా తెలుసుకోవడానికి మీకు టైం లేదు కనీసం విహారయాత్రలకు ఢిల్లీకి వెళ్లడానికి సమయం ఉంటుంది తెలంగాణలో గురు కులాల మీద సమీక్ష కూడా నిర్వహించలేదు అదేవిధంగా నిమ్స్ లో 20 రోజులు పాటు ఆ మృత్యువుతో పోరాడి చనిపోయిన వాంకిడి విద్యార్థి శైలజతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాల్లో వివిధ కారణాలతో చనిపోయిన 48 మంది విద్యార్థులు కుటుంబాలకు టిఆర్ఎస్ తరఫున ప్రగడ సంతాపం చెప్పారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదవాలని గురుకులాలకు పంపిస్తే ఈ సర్కార్ 48 మంది పిల్లలు పొట్టన పెట్టుకొని ఆ తల్లిదండ్రులు మలాంటి కడుపు కోత వేరే వాళ్లకు రాకుండా పోరాటాలని గుర్తించేశారు ఇప్పటివరకు గురుకుల దుస్థితిపై సీఎం ఒక్క సమీక్ష కూడా చేయలేదని మండిపడ్డారు అదేవిధంగా చనిపోయిన విద్యార్థులకు ప్రభుత్వమే ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం దుర్గం రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# పద్మశ్రీ ఘంటసాల రాష్ట్రస్థాయి పాటల పోటీలు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 27** శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 102 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా బాల భవన్ ప్రాంగణంలో డిసెంబర్ 1 2024 ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్టు వేదిక అధ్యక్షులు, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు సామాజికవేత్త ప్రధాన కార్యదర్శి గుండా రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి పాటల పోటీల కరపత్రాన్ని మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్, వేదిక నిర్వాహకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ పోటీలలో గెలు పొందిన విజేతలకు డిసెంబర్ 4వ తేదీన ఘంటసాల 102 వ జయంతి సభా వేదిక కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





## సమస్థాన్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**వెలుతురు, మునుగోడు నియోజకవర్గం. నవంబర్ 27:**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తనిఖీ చేపట్టారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ హనుమంతరావు మొదటగా మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయం లో తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాల్లో జరుగుతున్న బోజన కల్తీ ఆహార



విషయమై కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ లో తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ హనుమంతరావు పైగా విద్యార్థులను హాస్టల్‌లో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ లో ఉన్న సిబ్బందిని ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహించడం చేయవద్దన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్ని కలెక్టర్ సూచించారు. అలాగే హాస్టల్ లో ఏ సమస్య ఉన్నా వెంటనే తమని సంప్రదించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

## కాంగ్రెస్ నాయకులు హన్నాన్ జావిద్ చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు స్వేటర్ల పంపిణీ

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 27:**
సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని, తాము సంపాదించే సంపాదనలో కొద్దీ మొత్తం నిరుపేదల కనీస అవసరాల కోసం వెచ్చించినప్పుడే మనకు నిజమైన సంతృప్తి అని, కోహిర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతిరోజు ఉదయం చలిలో పారిశుధ్య పనులు చేస్తూన్న విషయాన్ని గమనించి కోహిర్ నాయకులు అబ్దుల్ హన్నాన్ జావిద్



ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని చెప్పట్టడంపై అభినందిస్తున్నానని కోహిర్ మండల ఎంపీడీఓ భారతి అన్నారు. అనంతరం హన్నాన్ జావిద్ తో కలిసి కార్మికులకు స్వేటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ప్రతినిధి హన్నన్ జావిద్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం పంచాయతీ కార్మికులు పొగమంచు, చలిలో ఇంటింటికి తిరిగి పారిశుధ్య పనుల్లో భాగమైన చెత్త సేకరణ, మురికి కాలువల శుభ్రత చేపట్టే కార్మికులకు చలి బాధ నుంచి దూరం చేయాలనే ఉద్దేశంతో స్వేటర్ల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ జావిద్, మీర్ మూజఫ్ఫర్ అలీ, మజీద్ ఇంజినియర్, సర్వర్ ఫిర్దోస్, ఫైసల్ ఖురేషి, ఆన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి..


### బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...

**కరీంనగర్, వెలుతురు నవంబర్ 27:**
విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం



సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో, విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు అనేక కళాశాలలు నిరాకరిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వని కారణంగా పై చదువులు చదువుకోలేని పరిస్థితుల్లో అనేకమంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల లో అలసత్వం ప్రదర్శిస్తూ , విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.





## సర్వేలు గురుకుల పాఠశాలకు దివిస్ లేబరేటరీ సహకారం


**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు నవంబర్ 27:**
దేశంలోనే మొట్టమొదటిదైన సర్వేలు గురుకుల పాఠశాలకు దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం సహకారాన్ని అందించింది. ఆ గురుకులానికి రూ.ఒక కోటి విలువైన డ్యూయల్ డెస్కులు, మంచాలు, పరుపులు, బ్లాంకెట్లు డైనింగ్ టేబుల్, ప్రయోగశాలలో పరికరాలు, గ్రంథాలయంలో టేబుల్లు, బీరువాలు ,ఉపాధ్యాయులకు అవసరమైన టేబులు కుర్చీలు, ఇతర పరికరాలు బహుకరించారు.

కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి ఈ గురుకుల పాఠశాలకు రూ ఒక కోటి విలువైన పరికరాలను సమకూర్చామని దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు. సర్వేలలోని తెలంగాణ గురుకుల పాఠశాల భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి



పాఠశాలకు అప్పగించారు.

దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలో భాగంగా సర్వేలు గురుకులానికి చేయూతనందించినందుకు ఎమ్మెల్యే అభినందించారు.



తాను కోరగానే స్పందించి సహాయం అందించినందుకు దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.







## ఎస్సీ హాస్టల్లో రాత్రి బస చేసిన యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు నవంబర్ 27:**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు వినూత్నంగా చేపట్టిన హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ తనికి చేసి విద్యార్థులతో మాట్లాడారు.

హాస్టల్లో మరుగుదొడ్లను, వంట శాలను, డార్మేటరీ రూములను పరిశీలించారు. వంట పదార్థాలను నాణ్య తను పరిశీలించారు.

హాస్టల్ లేని విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడి వారు రాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసి హాస్టల్లోనే నిద్ర చేశారు. విద్యార్థులకు ఎటువంటి కొరతలు లేకుండా చూడాలను హాస్టల్ ఇంచార్జాలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏం.ఆర్.ఓ. కృష్ణ, ఏం.పి.డి.ఓ నరసింహా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధికారులు,హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



## "బాల్య వివాహాలు వద్దే వద్దు"

### - స్కోప్ సంస్థ చైర్మన్ డాక్టర్ బండి సాయన్న

**జనగామ జిల్లా వెలుతురు నవంబర్ 27:**
జనగామ జిల్లాలో పెంబర్తి గ్రామంలో గల తెలంగాణ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల మరియు జూనియర్ కాలేజ్ నందు స్కోప్ ఎన్జీవో సంస్థ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం మేడం సంయుక్తంగా బాల్య వివాహ విముక్త భారత్' అవగాహన సదస్సును స్కోప్ సంస్థ చైర్మన్ డాక్టర్ బండి సాయన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ విక్రమ్ హాజరయ్యారు. విక్రమ్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ బాల్యంలో వివాహం చేసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉండదని, చిన్న వయసులోనే అనారోగ్యాలకు గురవుతారని, అలాగే ప్రతి కుటుంబంలో కూడా బాల్య వివాహాలపై, 2006 బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు, జనగామ జిల్లాను



బాల్య వివాహాలు లేని జిల్లా దిశగా అందరూ కలసి కట్టుగా పని చేయాలని సూచించారు. డిడబ్ల్యుఓ శ్రీమతి ఫ్లోరెన్స్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు, వారి బాధ్యతలు తెలుసుకొని భవిష్యత్తు ఉన్నతంగా రూపొందించుకోవాలన్నారు, ప్రభుత్వం పిల్లలు అందించే సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కోరారు , బాల్య వివాహం వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించారు.

బాల్యంలో విద్యపై ఆసక్తి కలిగి ఉండాలని,ప్రాపంచిక విషయాలపై దృష్టి పెట్టకుండా, నిరంతరం లక్ష్యసాధన దిశగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బాల్య



వివాహ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు , విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, రవికుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్, స్కోప్ ఎన్జీవో చైర్మన్ డాక్టర్ బండి సాయన్న , పాఠశాల ప్రిన్సిపాల్ రుక్సానా , స్కోప్ ఎన్ జి ఓ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ రవీందర్,మనోజ్ కుమార్, నాద్ర తబసుమ్, తరుణ్, పద్మ, లావణ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.





## భారతదేశంలో 21 రాష్ట్రాలలో అధికారంలోఉన్న పార్టీ బిజెపి

గోదావరిఖని. వెలుతురు, నవంబర్.27

భారతదేశంలో 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ భారతీయ జనతాపార్టీఅనిబీజేపీ రాష్ట్రఎగ్జ్యుక్యూటివ్ మెంబర్,గొట్టెముక్కల సురేష్,రెడ్డి తెలిపారు. గోదావరి ఖని మార్కండేయకాలనీలోని ఓహాల్లో బుధవారం జరిగిన బీజేపీ, క్రియాశీల కార్యకర్తల సమావేశంలో ఆయనముఖ్యఅతిథిగా,పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలోచిన్నపార్టీగా ఉన్నబీజేపీనేడుదేశంలోలోనేఅతిపెద్దపార్టీగాఅవతరించిందని అన్నారు. బీజేపీ కార్యకర్తలంతా దేశం కోసం,పార్టీకోసంపనిచేసేవారని, అందుకే బీజేపీ,పార్టీలోనిఒక్కో కార్యకర్త100మందితో సమానమని తెలిపారు.బీజేపీరాష్ట్ర మహిళామోర్చకార్యవర్గ సభ్యురాలుసోమారపు లావణ్య,మాట్లాడుతూకేంద్రంలోమూడు సార్లుఅధికారంలోకి వచ్చినబీజేపీపార్టీ నరేంద్రమోడీ, నాయకత్వంలో చాలా పటిష్టంగాతయారైందని,అన్నారు. రామగుండంలో సభ్యత్వనమోదు పరంగా, పార్టీకార్యకలాపాల పరంగా బాగున్నా, ఇంకాప్రజాసమస్యలపైపోరాటంచేయడంలో వెనుకున్నామని అభిప్రాయం వ్యక్తంచేసారు. ప్రజలతోమమేకమై,బీజేపీపార్టీప్రజాసమస్యలపైపోరాటంచేయడానికికార్యకర్తలంతాసిద్ధంకావాలనికోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులూ మహవాదిరామన్న, పెద్దపల్లి రవీందర్, కాసిపేటశివాజీ, మూకిరిరాజు, దాసరి శ్రీనివాస్,నవీన్ గౌడ్, శివరాం అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవిబాధ్యతలు చేపట్టిన కిరణ్ బాబుకు ఘనంగా సన్మానం

గోదావరిఖని వెలుతురు , నవంబర్ 27

ఆర్జీ.1నందుపర్సనల్ మేనేజర్గా పని చేస్తున్న డి.కిరణ్, బాబుకి అధికారులపదోన్నతి ఇంటర్వ్యు ద్వారా డిజియంపర్సనల్గా పదోన్నతి లభించినది. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టట్టిన డి.కిరణ్ బాబు,ని ఆర్జీ,1స్కౌట్స్ & రోవర్స్,డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్



కమిషనర్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, స్కౌట్ & రోవర్స్,వారికి అభినందనలు తెలియజెస్తూ మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందజేసిశాలువాతో సన్మానంచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీ.1స్కౌట్ & రోవర్స్,బుచ్చయ్య, దొడ్డికుమార్,గుంటి కుమార్,టి.కుమార్ పాల్గొన్నారు.

## భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష...

**- ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు...**

కరీంనగర్, వెలుతురు నవంబర్ 27:

భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్ లోని స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ, మహాభారత, పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు.విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక




గ్రంథాల అధ్యయనము పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం కాకుండా వైజ్ఞానిక గ్రంథాలని అధ్యయనం చేయడానికి నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు కళాశాలలోని సంస్కృత అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఇట్టి కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు డాక్టర్ ఎం లక్ష్మణరావు , కేంద్ర శిక్షిక లెక్కల రమ , తెలుగు ఉపన్యాసకులు తిరుపతి, పరిమళ, శ్రీలత, స్వరాజ్యం లతో పాటు ఉపన్యాసకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి

**ఎంపీ సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు!**

ముంబై, నవంబర్ 27 (వెలుతురు): మహారాష్ట్రలో తదుపరి ముఖ్యమంత్రిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో శివసేన (యూటీబీ) నేత, ఎంపీ సంజయ్‌రౌత్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ మహాయుతి కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో విఫలమైందంటూ మండిపడ్డారు. ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేకపోయింది. వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. “ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి భారీ మెజారిటీ సాధించింది. మంగళవారం (నవంబర్ 26)తో అసెంబ్లీ గడువు ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఇప్పటి వరకూ సీఎం ఎవరో కూడా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు ఎలా సాధ్యమవుతుంది. శాసనసభ పదవీకాలం ఈ నెల 26తో ముగిసింది కనుక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి” అని సంజయ్‌రౌత్ అన్నారు. ఇదిలాఉంటే.. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఈ కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 132, శివసేన 57, ఎన్‌సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం మంగళవారం సీఎం ఏక్‌నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలు మహారాష్ట్ర తదుపరి సీఎంను నిర్ణయించడం కోసం తర్జనభర్జన పడుతున్నారు.

## ఈ నెల 30న ఎస్సీ వర్గీకరణ కిమిలేయర్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**- బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణా స్వరూప**

గోదావరిఖని, వెలుతురు, నవంబర్, 27

ఎస్సీ,వర్గీకరణ క్రిమిలేయర్,కు వ్యతిరేకంగాఈనెల 30న హైదారాబాద్ బషీర్,బాగ్,ప్రెస్ క్లబ్ లోజరుగనున్న తెలంగాణ రాష్ట్ర సదస్సును విజయవంతంచేయాలనిదళిత బహుజనపార్టీ వ్యవస్థాపకులువడ్లమూరికృష్ణస్వరూప్, మాలమహానాడు జాతీయఎగ్జిక్యూటివ్ మెంబర్ నీరటిశ్రీనివాస్ పిలుపునిచ్చారు. గోదావరిఖనిప్రెస్ క్లబ్ లోబుదవారం, విలేఖరుల సమావేశంలోవారు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణచేయమని రాష్ట్రాలకుసుప్రీంకోర్టు తీర్పునుఇవ్వలేదని, ఇంకారిజర్వేషన్ పొందనివారికి రాష్ట్రాలురిజర్వేషన్లు కల్పించాలని మాత్రమే చేపడంజరిగిందన్నారు. వర్గీకరణజరిగితే నష్టపోయేదిమాదిగలేఅనిఅన్నారు.మాలలకోసంవివేక్,వెంకటస్వామి చేస్తున్నపోరాటం బూటకమని,అది రాజకీయడ్రామాఅని ఆరోపించారు.ఉమ్మడి రాష్ట్రంలోఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళికనిధులను బడ్జెట్,లో కేటాయించేవారని, తెలంగాణప్రభుత్వం బడ్జెట్,లోఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళిక నిధులనుపెట్టకుండా వాటినిదోచుకుంటున్నారని,ఇప్పటికే 2 లక్షలకోట్లనిధులను ప్రభుత్వాలు దోచుకున్నారని, ఆనిధులపైహైకోర్టు సిట్టింగ్,జడ్జితో విచారణ జరిపించాలని, దళితబహుజన పార్టీతరపునడిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో




ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని డిమాండ్,చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, ఏకమైసింగరేణి సంస్థనుకార్పొరేటర్ శక్తులకుఅప్పగించడానికి, పూనుకున్నాయని ఆరోపించారు. కార్పొరేట్,శక్తులు అదానీ,అంబానీలకు అనుకూలంగా4లేబర్ కోడ్,లనురూపొందించి వాటినిఅమలుచేసే ప్రయత్నంచేస్తున్నారని,వారినికార్మికవర్గం అడ్డుకోకపోతే, కార్మికులభవిష్యత్తుఅంధ కారంఅవుతుందని హెచ్చరించారు. ఈవిలేఖరులసమావేశంలో మాల మహానాడు నాయకులు ముచ్చకొల్లరాంచందర్,పిట్టలఈశ్వర్,దుగుట రాజ్,కుమార్, బక్కిఉదయ్,కుమార్,రాగిరాజేష్,లింగాలజలపతి,మొజెస్,కిరణ్, పాల్గొన్నారు..

## ఆర్జి వన్‌లో వృత్తి శిక్షణ తరగతులు, సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం చేసిన సేవాసమితి అధ్యక్షులు అనిత, లలిత కుమార్

గోదావరిఖని వెలుతురు,నవంబర్, 27,

ఆర్జీ..1ఏరియాలో వృత్తిశిక్షణతరగతుల ప్రారంభోత్సవము మరియు సర్టిఫికెట్స్ ప్రదానోత్సవంను, సింగరేణి సేవా సమితి రామగుండంఏరియా-1ఆద్వర్యంలోని రుద్యోగ, యువతులు, మహిళలకు సామాజిక భాధ్యత,స్వయం ఉపాధికల్పనలోభాగముగావారికి జీవనోపాధికల్పించేందుకువృతిశిక్షణకేంద్రాలనునెలకొల్పడం,జరిగినది.ఈకార్యక్రమానికిఆర్జీ.1ఏరియాసేవా అధ్యక్షురాలు,అనిత లలిత్ కుమార్, జియం ఆర్జీ.1లలిత్ కుమార్,ముఖ్య అతిథులుగాహాజరయి జ్యోతిప్రజ్వలనచేసి రిబ్బన్,కత్తిరించి,. టైలరింగ్,మగ్గంవర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్డిజైనింగ్, తదితర15శిక్షణవృత్తి శిక్షణకేంద్రాలను ప్రారంభించడం జరిగినది.ఆలాగేగత సంవత్సరంపరిక్షలు నిర్వహించిఉత్తీర్ణత పొందిన18 వృత్తి శిక్షణలఅభ్యర్థులకు 365సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినది. ఈ సంధర్భముగా మాట్లడుతూప్రస్తు సమాజానికి అనుగుణంగా ప్రతిఒక్కరు, తమకాళ్ళమీదాతాము,



నిలబడుటకు వివిధ, వొకేషనల్, ట్రైనింగ్స్, పొందుతున్నారని, సమాజంలొ వివిధప్యాషన్‌తో కూడిన డిజైన్లు తీసుకొనుటకుఖర్చుకు వెనుకాడటం లేదని వివిధ ప్యాషన్,తోకూడినకుట్లుఅల్లికలు,మగ్గంవర్క్స్, అందంగాఅలంకరించుటకుబ్యూటిషియన్ లాంటివాటికిఎక్కువ ప్రాధాన్యతఇస్తున్నారని,ఇటువంటి వాటిని సింగరేణి సంస్థ ఖర్చుకు వెనుకాడకుండా పూర్తి సంసిద్ధంగాఉన్నదని మార్కెట్,కు అనుగుణంగావివిధ శిక్షణలుపొందాలని వీటిని ప్రతి ఒక్కరు శ్రద్ధతోమెళకువలు నేర్చుకొనిప్రావీణ్యం సాధించిస్వంతంగా యూనిట్స్ నెలకొల్పుకొనిస్వయం ఉపాధిపొందాలని నేర్చుకున్నతదుపరి ప్రతిఒక్కరికి సర్టిఫికెట్స్,కూడా ఇవ్వడం జరుగుతుందనివీటిని నేర్చుకొనుటవలన వారిమహిళల జీవానోపాధి మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి, డిప్యూటీ సెక్రటరీమడ్డిఎల్లయ్య, సియంవో.ఐ.ఎప్రతినిధి శ్రావణ్, కుమార్, యస్ఓ.టుజియం గోపాల్,సింగ్, డీజీమ్, పర్సనల్, డి.కిరణ్,బాబు,హన్మంతరావు, సీనియర్,పర్సనల్ ఆఫీసర్, సేవాసెక్రటరీ శిరీషసేవాజాయింట్ సెక్రటరీ,భీనాసింగ్, లేడీస్,క్లబ్,సెక్రటరీ, చిలుకలక్ష్మి,సభ్యులు రశ్మిసింగ్,కళ్యాణి, ఎస్,ఎస్,ఎస్, కోఆర్డినేటర్,మేడితిరుపతి,శిక్షకులుశిక్షణ ఇచ్చుశిక్షకులుఅధిక సంఖ్యలోఅభ్యర్థులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థలో 33వ డివిజన్ ఉందా..? తొలగించారా?

**అభివృద్ధికి ఆమడ దూరంలో33వ డివిజన్.,**
**డివిజన్ లోపూర్తిగా చెడిపోయినరోడ్లు,,**
**వెంటనేరోడ్లువేయాలని డిమాండ్ చేసిన మద్దెల దినేష్,**

గోదావరిఖని. వెలుతురు, నవంబర్. 27

రామగుండంనగర పాలక సంస్థలోని 33వ డివిజన్, పూర్తిగా అభివృద్ధికిఆమడ దూరంలోఉండిఎక్కడ చూసినాసమస్యలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నాయని రోడ్లుపూర్తిగాచెడి పోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని మంగళవారం, స్థానిక డివిజన్, నాయకుడు,మద్దెల దినేష్,33వడివిజన్లో పర్యటించారు. ఎఈసందర్భంగామాట్లాడుతూమాట్లాడుతూఅసలురామగుండం నగరపాలకసంస్థలోని 50 డివిజన్లలో33వ డివిజన్,ఉందా తొలగించారా అని ఎద్దేవాచేశారు. ఉంటె ఎందుకుఅభివృద్ధి చేస్తలేరని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక కార్పొరేటర్,రోడ్లను ఎందుకు పట్టించుకోవడంలేదని కేవలం స్వార్థపూరితపనులు చేసుకోవడానికిప్రజల ఓట్లతోగెలిచారని వారుప్రశ్నించారు.

డ్రైనేజ్ కోసంతవ్వి కుండీలనుపెద్దగా ఏర్పాటుచేసిరహదారి లేనందున స్థానిక డివిజన్, ప్రజలు రోడ్డులో నడవనీకి వాహనదారులువెళ్ళనీకి అనేక సార్లురోడ్డుపైనపడి గాయాలపాలై ఆసుపత్రులపాలవుతున్నారనివారుఆగ్రహంవ్యక్తంచేశారు.డివిజన్ బార్డర్లోని 14-3-12 ఇంటినంబర్,నుండి 14-3-121ముందు



పది ఫీట్లువెడల్పుతో సుమారు400మీటర్ల రోడ్డువెంటనేవేయాలని డిమాండ్ చేస్తూ,టేప్ తో కొలిసినిరసన తెలిపారు. డివిజన్ లో మరోగల్లీలోడ్రైనేజ్ కోసంఅనిత్రవ్విమంచిగా ఉన్నరోడ్డును పూర్తిగా చెడగొట్టి ఇప్పటికీ రోడ్డువేయకుండా స్థానిక ప్రజలు వర్షాకాలం వస్తేచెప్పుకోలేని ఇబ్బందులు పడుతున్నారని ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని, 14-2-238 నుండి 14-2-196 వరకు కేవలం మూడు ఫీట్ల నుండి ఐదు ఫీట్ల వెడల్పు రెండువందల మీటర్ల వరకునూతన రోడ్డునిర్మించాలని డిమాండ్ చేశారు.

పరుశురాంనగర్ లో కూడాచిన్నచిన్నరోడ్లు

14-5-448నుండి14-5-471వరకు14-5-17 నుండి14-5-59వరకు రోడ్డువేయాలని డిమాండ్ చేశారు.

సింగరేణి ఓసిపి-5 ప్రభావిత ప్రాంతమైన 33వడివిజన్లో క్వార్టర్లు డి-టైప్ 1355 నుండి 1368వరకురోడ్డు దాదాపుపది సంవత్సరాలకిందనే పూర్తిగాచెడిపోవడం వల్లరోడ్డుమీద వాహనదారులు వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారు.

అదే విధంగాడి-టైప్ 1339నుండి1354 వరకుక్వార్టర్ల వెనకాల అనేకరకాలుగారోడ్డు పూర్తిగాచెడిపోయినప్పటికీసింగరేణి యాజమాన్యందృష్టికి అనేకమార్లుతీసుకువెళ్లడంజరిగింది,వెంటనే సింగరేణియాజమాన్యంస్పందించి క్వాటర్ల ముందు,వెనుకాల రోడ్డువెయ్యాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

సింగరేణి ఆధ్వర్యంలో శిథిలావస్థకు సింగరేణి కమ్యూనిటీ హాల్ను మినీకమ్యూనిటీ ఏసి బ్యాంకెట్,హాల్ ను నిర్మించాలని, కమ్యూనిటీహాల్,ముందుప్రజల సౌకర్యార్థంకొరకు పార్కును నిర్మించాలని యాజమాన్యాన్ని డిమాండ్,చేశారు. ఫైవ్ఇంక్లైన్, సమీపంలోని మజీద్,కాంప్లెక్స్ సమీపంలోశిలవస్థకు చేరినకల్వర్టు త్వరితగతంగా ప్రారంభించాలని, సింగరేణి యాజమాన్యం త్వరిత గతంగా 33 వడివిజన్ కుమరో 20 సోలార లైట్లు మంజూరుచేయాలని ,డివిజన్లోపేరుకపోయిన సమస్యలను వెంటనే సింగరేణి యాజమాన్యం, రామగుండం నగరపాలక సంస్థ కలిసిప్రజలకు అన్ని సౌకర్యాలుకల్పించాలనిడిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో డివిజన్, యువకులు పెద్దమనుషులు, మహిళలు,ఆకాష్, నరేంద్ర,గౌస్ ,శ్రీనివాస్, ప్రసాద్ ,రాజు,రవి మహేష్,పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

**సోషల్ మీడియాకు ఎంతదూరంఉంటే అంతమంచిది అవసరం మేరకు, సెల్ ఫోన్ ఉపయోగించాలి : ఎస్సై సంధ్యారాణి,**

గోదావరిఖని వెలుతురు, నవంబర్ 27:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్,రామగుండం పోలీస్,స్టేషన్,పరిధి తెలంగాణసోషల్, వెల్ఫేర్, రెసిడెంటిల్, స్కూల్అండ్, జూనియర్, కళాశాల రామగుండం,లోవిద్యార్థుల,కు ఎస్,సంధ్యరాణి, ఆధ్వర్యంలోమహిళల రక్షణకుఉన్నచట్టాల గురించి,షీటీమ్ నిర్వహిస్తున్నవిధుల గురించి,షీటీమ్, ద్వారాఎలారక్షణ పొందొచ్చుఅనేఅంశాలగురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో, షీటీమ్స్,యాంటీ హ్యుమెన్,ట్రాఫికింగ్, సైబర్,నేరాలు,నూతనచట్టాలగురించిఅవగాహనాకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఎస్ఐ, మాట్లాడుతూ.. అపరిచితవ్యక్తుల యొక్కఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంతదూరం ఉంటే భవిష్యత్అంత మంచిగా ఉంటుంది. మహిళలభద్రతకు ఎల్లవేళలాఅందు

బాటులోఉంటాం మహిళలభద్రతమా ముఖ్యబాద్యత. చదువుకునే సమయములోచెడు అలవాట్లకుబానిస కావొద్దుఅన్నారు,ప్రతి ఒక్కరూచదువుపై దృష్టిసారించాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడంవలన భవిష్యత్తుఉన్నతంగా ఉంటుందనిఅన్నారు. పిల్లలనుచదివించటానికితల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులోపెట్టుకొని చదువుపైశ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించిసెల్ఫోన్ కు ఎంతదూరంఉంటే అంతమంచిదిసెల్ ఫోన్,వల్లఎంతమంచి ఉందోఅంతచెడుఉంది



దానికిఅలవాటుపడి బానిసలుకావద్దు విద్యార్థిదశచాలాకీలక కష్టపడేతత్వంకష్టపడి చదువుకోవడంచాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకుగురిచేస్తే,అవహేళనగా మాట్లాడినవెంటనే డయల్100లేదా స్థానిక పోలీస్ కుఫోన్ చేసిసమాచారం అందించాలని సమాచారఅందించిన వారిపేర్లుగోప్యంగా ఉంచడంజరుగుతుందనితెలిపారు. నూతనచట్టాలగురించినూతనచట్టాలలో

మహిళల రక్షణకు పెద్దపీటవేయడం జరిగిందనిఅవగాహన కల్పించారు.పాఠశాలకువెళ్లేరహదారిబాగాలేదనిపాఠశాలకుచేరుకోవడంలోఅసౌకర్యం, ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులుఈసందర్భంగాఎస్ఐ,కితెలిపారు.వెంటనేఎస్ఐసంధ్య, స్పందించిస్థానికులసహకారంతోరోడ్డుపైఉన్నగుంతలనుమొరంమట్టి,కంకరతోపూడ్చివిద్యార్థులకు, స్థానికులకురోడ్డు సౌకర్యంకల్పించారు.



## సంక్షేమ డిఎస్ఎస్ భవన్
# ముట్టడించిన బిఆర్ఎస్వి

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 27:**
బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సంక్షేమ డిఎస్ఎస్ భవన్ ముట్టడించడం జరిగింది. గురుకులాల్లో 42 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో మరణించిన ,కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుంది, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,పేద విద్యార్థులపై ప్రభుత్వం మొండి విడి తక్షణమే విద్యార్థి సమస్యలు పరిస్కరించాలని అని ధర్నా చేస్తున్న. బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ,శిశిపాల్, నాగరం ప్రశాంత్ ,ప్రశాంత్ గౌడ్ లను అరెస్ట్ చేసి ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ కీ తరలించారు ..

# మిషన్ భగీరథ నీళ్ల నాణ్యతను ప్రజలకు వివరించాలి: మంత్రి సీతక్క

**సచివాలయంలో జరిగిన మిషన్ భగీరథ బోర్డు సమావేశం**

**సమావేశంలో పాల్గొన్న నీటి పారుదల శాఖ ముఖ్య అధికారులు**

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 27:**
మిషన్ భగీరథ నీళ్ల నాణ్యతను గూర్చి ప్రజలకు అర్థమయ్యేలా వివరించెందుకు రాష్ట్ర స్థాయి నుంచి మారుమూల గ్రామాల వరకు అధికారులు సదస్సులను నిర్వహించాలని రాష్ట్ర మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్ర సచివాలయంలో బుధ వారం మంత్రి సీతక్క



అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు పై అన్ని రకాలుగా విశ్వాసం. అవగాహన లను కల్పించాలన్నారు.అలాగే మిషన్ భగీరథ నీరు సరఫరా వినియోగించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా బోర్ల నీర్లు. ఆర్ ఓ ఆర్ నీటి ప్లాంట్ల పై ప్రజలు ఆధార పడకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క సూచించారు. ఈ మిషన్ భగీరథ బోర్డు సమావేశం లో నీటి పారుదల శాఖ ముఖ్య అధికారులు. ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్తీక దీపోత్సవంలో
# పాల్గొన్న మంత్రి పొంగులేటి

**వెలుతురు, ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 27:**
ఓ ప్రవేట్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో బుధ వారం ఖమ్మం నగరంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,



సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

# రియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 27:**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ప్రముఖ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కొర్ర రమేష్ నాయక్ ఛైర్మన్ గా, నవీన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ గా నూతనంగా నెలకొల్పిన రియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంస్థ ని బుధ వారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిచారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల



నాగేశ్వరరావు ,హైదరాబాద్ నగరంలోని కాజాగూడ లో ఉన్న సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం ఇంటీరియర్ డిజైనింగ్స్, రియల్ ఎస్టేట్ మరియు ఫర్నిచర్ ని అందించడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్లు ,మాజీ జీపీటీసీ లు , ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీరీ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాం

**హైదరాబాద్ వెలుతురు 27 నవంబర్ ,2024:**
భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని నెహ్రూ యువ కేంద్ర హైదరాబాద్ వారు, కేంద్ర హోం మంత్రిత్వశాఖ సహకారంతో 25వ తేదీ నుంచి 30వ తేదీ నవంబర్-2024 వరకు కాశ్మీరీ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాం సిటిఐ రాజేంద్ర నగర్, నందు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథిగా 1)శ్రీ ఎమ్ ఎన్ శర్మ డిఐజీ సిఆర్పిఎఫ్ చంద్రయాన్ గుట్టా గారు మాట్లాడుతూ 1989 వరకు కాశ్మీర్ శాంతియుత ప్రాంతం అని అనంతరం కోన్ని అరచక శక్తుల వలన అల్లకల్లోలలకీ గురి అయ్యిందాని ప్రస్తుతం శాంతియుతంగా ఉందని అన్నారు . కావున అందరూ శాంతి యుతంగా ఉండాలి చెప్పారు ఈ ఆరు రోజుల కార్యక్రమంలో మంచిగా శిక్షణ పోందాలని అన్నారు.
2)కూమారి స్మీతా సూపరింటెండెంట్ ఆర్కియాలజి-తెలంగాణ మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి హైదరాబాద్ రావడం చాలా సంతోషంగా ఉంది అని ఇటువంటి కార్యక్రమాలు యువతకు మంచి ఉపయోగం ఉంటుంది అని అన్నారు.
3)శ్రీ ఎమ్ ఎస్ సలీం -భ్యూరో చీఫ్ హింది మీలాబ్ గారు మాట్లాడుతూ శ్రీనగర్ ఎట్లా అందంగా ఉంటుందో హైదరాబాద్ అలానే ఉంటుంది అని కావున నగరాన్ని చదవాలని మీరు చూడబోయో చారిత్రక ప్రదేశాలను చూడబోయె చారిత్రను చదవాలని దాని వలన వాటి యొక్క గోప్ప తనం అర్థం అవుతుంది అని తెలిపారు.
4)శ్రీమతి ఎఆర్ విజయ రావు స్టేట్ డైరెక్టర్ నెహ్రూ యువ కేంద్ర సంఘటనా తెలంగాణ.ఈ ఎక్సేంజ్ ప్రోగ్రాం గురించి వివరంగా తెలిపారు కావున కాశ్మీర్ నుంచి వచ్చిన యువత మంచి శిక్షణ తీసుకోవాలి అని కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజాలకు అందేలా యువత ముందంజలో ఉండాలని మారు




మూల ప్రాంత ప్రజాలని యువత చైతన్యం చేయాలని దేశ రక్షణ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది అని సందేశాన్ని అందించారు.
5)ఈ కార్యక్రమా నిర్వహణ అధికారి హైదరాబాద్ డివైఓ కుష్బూ గుప్తా మాట్లాడుతు దేశ భవిష్యత్తు దేశ అభివృద్ధి పాత్ర యువత హస్తం లో ఉంది యువత విద్యావంతులుగా సామాజిక సేవా కార్యక్రమల పట్ల చురుకుగా పాల్గోనాలలని సందేశాన్ని అందించారు అనంతరం ఆదిలాబాద్ జిల్లా డివైఓ సుశీల్ బాద్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కాశ్మీరీ వాలీ నుంచి వచ్చిన శ్రీనగర్-అనంతనగ్ -బరముల్ల-కుప్వారా-పుల్వామ-బడ్గాన్- జిల్లా యువతి యువకుల తో పాటు,ఎమ్ రంజిత్ రెడ్డి డివైఓ సిద్దిపేట్,జి రాజేష్ ఎడీ ఎన్ కెవస్ తెలంగాణ,ఈ యాదగిరి -ఎపిఎ ఎన్ వై కే హైదరాబాద్, శివ సోమేశ్వర్, గుంజల్, సందీప్,శ్రీరామ్ , విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అవగాహన లోపంతో షావెల్ దగ్ధం, కార్మికులను బాధ్యులుగా చేయరాదు

**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**

**గోదావరిఖని. వెలుతురు, నవంబర్ 2:**
సింగరేణిలోతరచూ జరుగుతున్నఓపెన్ కాస్ట్అగ్నిప్రమాదాలలో భాగంగామంగళవారం సెకండ్,షిఫ్ట్ లో రామగుండం ఏరియాలోఆర్జీ-వన్ ఓసిపి 5 నందుసర్ఫేస్,ఫీడర్ వద్ద,యార్డ్ టు లో సింధూషావెల్అగ్ని ప్రమాదానికిగురై మిషనరీ70% కాలిపోయింది,కొద్ది పాటి సమయంలో షావెల్ ఆపరేటర్ కు ప్రాణాపాయంతప్పింది,ఇట్టి మిషనరీచాలా పాతదైపోవడంవల్ల సర్వేఆఫ్చేయవలసిన మిషనరీనిఅధికారులు పూర్తిమెయింటెనెన్స్ చేయకుండాకార్మికులతోబలవంతంగా విధులునిర్వహిస్తూ దీర్ఘకాలిక సమస్యల ఉన్నటువంటిఆయిల్ లీకేజీలను,సిపేజ్,లను అరికట్టకుండా, మిషనరీ ఆర్ పి ఎం తగ్గించడానికికూడా వీలులేకుండాఉన్నా మిషనరీకిఆటో ఫైర్ సప్రెషన్ సిస్టం, ఏ,ఎఫ్,ఎస్,ఎస్, 180లీడిగ్రీస్,వేడి తగిలినప్పుడు ఆటోమెటిక్,గాఫైర్ కంట్రోల్,చేయాల్సిన పరికరాలు పని చేయకుండాఉన్నను కూడా మిషనరీని ఓకే లిస్ట్ లో పెట్టి బలవంతంగా పనిచేయించడాన్ని వ్యతిరేకిస్తూపలుసార్లు మిషనరీనడుపుతున్న ఆపరేటర్లుసమస్యలు చెబుతున్నాకూడా పట్టించుకోకుండా అధికారులు ప్రమాదం ఏమీలేదుఅని సమస్యనుదాటవేస్తూ, ఆయిల్ లీకేజ్ ని అరికట్టకుండా, అధికారులనిర్లక్ష్యం వల్లసేఫ్టీనిమరచి ప్రొడక్షన్,కుమాత్రమే ప్రాధాన్యతఇస్తూ,బలవంతంగాఎక్విప్మెంట్ ను నడిపించడంవల్ల ఇట్టి ప్రమాదం జరిగిందని,ఉత్పత్తిలో ప్రధానపాత్ర పోషించే ఆపరేటర్లుసింగరేణి సంస్థమగడకు కార్మికులందరూ సహకరించడానికి సిద్ధంగా ఉన్న సరైన మెయింటెనెన్స్, లేని మిషనరీనడిపించడం వల్లఈ ప్రమాదం జరిగిందని,సరైన మెయింటెనెన్స్ఉన్న మిషనరీ తో ఉత్పత్తి ఉత్పాదకతలోదృష్టి సారించాలని,ఇట్టి ప్రమాదానికికారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలనికార్మికులు సంవత్సరాల తరబడినిరంతరం సమస్యలుచెబుతూ ఉన్నాకూడా మెయింటెనెన్స్ కు సమయంఇవ్వకుండా ప్రొడక్షన్,పేరుతో నిర్లక్ష్యంచేయడంవల్ల జరిగినప్రమాదాన్ని ఎన్ సి డబ్ల్యూ ఏ కార్మికులపైనెట్టి వేయకుండా ఇప్పటికైనా అధికారులధోరణి మార్చుకోవాలని, ఈప్రమాదానికి కార్మికులను బాధ్యులుగా,చిత్రీకరించరాదని అట్టిప్రయత్నం చేస్తే కార్మికుల మనోభావాలను, దెబ్బ తీసినట్టేనని సింగరేణి,కాలరీస్, ఎంప్లాయిస్, యూనియన్, సిఐటియు, రాష్ట్రఅధ్యక్షులు తుమ్మలరాజారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయండి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**నిర్మల్, నవంబర్ 27(వెలుతురు):**
నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థులతో చర్చించిన కలెక్టర్... ఫ్యాక్టరీ పనులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సీఎంతో మరోసారి చర్చిస్తామన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారంలో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది. రెండు రోజులుగా ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలంటూ దిలావర్పూర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల తీవ్ర ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిరసన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు, నాలుగు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తప్పకుండా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. మేరకు ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపివేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత ప్రభుత్వం దిలావర్పూర్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. అప్పటి నుంచి గ్రామస్తులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఫాక్టరీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటంతో.. మంగళవారం గ్రామస్తులు మరోసారి ఫ్యాక్టరీ రద్దు చేయాలని రోడ్డెక్కారు. దాదాపు 10 గంటలకు పైగా పిల్లా పెద్దా అంతా కలసి అర్ధరాత్రి వరక ధర్నాకు దిగారు. గ్రామస్తులకు నచ్చజెప్పడానికి వచ్చిన ఆర్డీవో కళ్యాణిని బంధించారు. ఎట్టకేలకు




ఎస్పీ జోక్యం చేసుకొని ఆర్డీవోను వారి నుంచి విడిపించి, పలువురి అరెస్ట్ చేశారు.బుధవారం మరోసారి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మహిళలు పురుగుల మందు డబ్బాలతో రోడ్డు మీదికి వచ్చి అరెస్ట్ చేసిన వారి తక్షణమే విడుదల చేయాలని పట్టు బట్టారు. ఫాక్టరీని రద్దు చేయాలంటూ ఆందోళనకు చేపట్టారు. ఈ వ్యవహారం స్పందించిన కలెక్టర్ అభిలాష అభినవ్ గ్రామస్తులతో చర్చలు చేపట్టారు. అనంతరం ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్య ప్రభుత్వానికి నివేదిక పంపించామని, మరోసారి సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అర్ధరాత్రి వేళ 'ఆపరేషన్ చబుత్ర'

**ఆకతాయిల ఆటకట్టించిన నల్గొండ పోలీసులు**

**నల్గొండ, నవంబర్ 27(వెలుతురు):**
ఆపరేషన్ చబుత్రతో నల్గొండ జిల్లా పోలీసులు ఆకతాయిల ఆటకట్టించారు.అర్ధరాత్రి వేళ పకడ్బందీగా ఆపరేషన్ చబుత్రను చేపట్టారు. ఆవారా గా తిరుగుతున్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 24 డ్రంకెన్ డ్రైవ్ కేస్ లు నమోదయ్యాయి.అర్ధరాత్రి పూట ఆవారాగా తిరుగుతున్న ఆకతాయిల ఆటకట్టించేందుకు నల్గొండ పోలీసులు కొత్త ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆపరేషన్ చబుత్ర పేరున చేపట్టిన ఆపరేషన్ లో అర్ధరాత్రిళ్ల ఆరుబయట అరుగుల మీద కూర్చొని బాతాకానీలు కొడుతున్న ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు.మంగళవారం అర్ధరాత్రి నల్గొండ జిల్లా కేంద్రంలో నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు సిఐలు, 12 మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్ మొత్తం 10 చెకింగ్ బృందాలుగా, 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 48 బైకులు,



5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 24 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణ మవుతూ.. గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని పోలీసు అధికారులు హెచ్చరించారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాల్లో ముఖ్యంగా మైనర్లు, 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ ఇస్తామని ప్రకటించారు." నల్గొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. దీనికి పట్టణ వాసులు సహకరించాలి.." అని నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు. మంగళవారం రాత్రి పట్టుబడిన వారందరినీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని టిటిఐ సెంటర్ లో వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అర్ధరాత్రి సమయంలో ఎలాంటి కారణం లేకుండా ఆవారాగా తిరగడం, తాగి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాల గురించి మరో సారి కూడా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# మణికొండలో అగ్నిప్రమాదం..

**గృహప్రవేశ దీపం కిందపడి ఫ్లాట్‌లో చెలరేగిన మంటలు!**

**హైదరాబాద్, నవంబర్ 27 (వెలుతురు):** హైదరాబాద్ నగరంలో వరుస అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం మధ్యాహ్నం జీడిమెట్లలోని ఫ్యాబ్స్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా.. దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం ధాటికి మంటలు ఆకాశానికి ఎగబాకాయి. వీటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఎట్టకేలకు అదే రోజు అర్ధరాత్రి సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఇంకా కళ్లముందు మెదులుతుండగానే మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో మరో అగ్నిప్రమాదం జరిగింది.

మణికొండ, రామంతపూర్‌లోని ఈఐపీఎల్ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో మూడురోజుల క్రితం గృహప్రవేశం జరిగింది. సంతోష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కలశం వెలిగించి.. అంతా నిద్రపోయారు. అక్కడ వెలిగించిన దీపం బుధవారం తెల్లవారు జామున కిందపడింది. దీంతో మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గమనించిన సంతోష్ కుటుంబం ఇంట్లో గ్యాస్ స్టౌవ్‌ను ఆఫ్ చేసి, వెంటనే కిందకు పరుగులు తీశారు. అపార్ట్‌మెంట్ వాసులు కూడా భయంతో బయటకు పరుగులు తీశారు.

అనంతరం ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. మంటలు ధాటికి ఇంట్లో ఉన్న ఇంటీరియర్ డిజైనర్ పూర్తిగా కాలిపోయింది. గృహప్రవేశం చేసిన రెండు రోజులకే అగ్నిప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బుధవారం తెల్లవారు జామున 3.30 సమయంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. మంటల తాకిడికి పార్కింగ్‌లో ఉన్న మరో ఎనిమిది బైకులు దగ్ధమయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో
# సీరియల్ కిల్లర్ అరెస్టు

**సికింద్రాబాద్, నవంబర్ 27(వెలుతురు):** దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించి వరుస హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు.వల్సాద్ ఎస్పీ డాక్టర్ కరణ్‌రాజ్ సింగ్ వాఘేలా నిందితుడి వివరాలను వెల్లడించారు. భోలో కరమ్‌వీర్ జాట్ అనే ఈ నిందితుడు హర్యానాకు చెందినవాడిగా గుర్తించారు.

గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో అనేక నేరాలకు పాల్పడ్డ అతను ఇటీవల రైల్వేలో సీరియల్ కిల్లర్‌గా మారాడు. 35 రోజుల వ్యవధిలో ఐదు రాష్ట్రాల్లో ఐదు హత్యలు చేసి పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్నాడు.కరమ్‌వీర్ సాధారణంగా రైళ్లలోని లాస్ట్ భోగీలో ఉండే వికలాంగుల కంపార్ట్‌మెంట్‌లో ఎక్కుతాడు. అక్కడ ప్రయాణికులపై అత్యాచారాలు, హత్యలు, దోపిడీలకు పాల్పడుతుంటారని పోలీసులు తెలిపారు. గత ఆదివారం సికింద్రాబాద్‌లోని ఓ రైలులో వికలాంగుల పెట్టెలో ఒక మహిళ మృతదేహం కనబడింది. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. వల్సాద్ పోలీసులు అందించిన సమాచారంతో సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులు నిందితుడి గురించి కీలక ఆధారాలను సేకరించారు. వల్సాద్ పోలీసులు అరెస్టు చేసిన కరమ్‌వీర్‌ను విచారించగా, సికింద్రాబాద్ హత్యను తానే చేసినట్టు ఒప్పుకున్నాడు. ఈ ఘటనలు దేశంలోని రైల్వే భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. సీరియల్ కిల్లర్ కేవలం 35 రోజుల్లో ఐదు హత్యలు చేయడం తీవ్ర ఆందోళన కలిగించింది.

## బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..
### హైకోర్టు ఆదేశాలపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ, నవంబర్ 27(వెలుతురు):** బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును బంగ్లాదేశ్ జెండాను అవమానపరిచారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై హిందువులు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనట్లు తెలుస్తోంది. ఇస్కాన్ కార్యకలాపాలపై బంగ్లాదేశ్ హైకోర్టు దృష్టి సారించగా, దేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై గురువారం ఉదయానికి నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలిచ్చింది.




ఉద్రిక్తతలు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొని బంగ్లాదేశ్ జెండా పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలొచ్చాయి.ఈ నేపథ్యంలో ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక చిన్మయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ హిందువులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇప్పటికే మైనారిటీలపై దాడులు జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇస్కాన్ కార్యకలాపాలు, చిన్మయ్ కృష్ణదాస్‌పై ఆరోపణల నేపథ్యంలో, బంగ్లాదేశ్‌లో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలని మతపరమైన సంఘాలు కోరాయి.

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?
### నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?
### కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, నవంబర్ 27 (వెలుతురు):** ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

## బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ పరిపాలన
### కేసీఆర్, రేవంత్ రెడ్డిలు రాహుల్ గాంధీకి కుడి, ఎడమ కన్నులు
### బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, నవంబర్ 27(వెలుతురు):** స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను తిరిగిచ్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి... కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి కారణమైన కాంట్రాక్టర్ విరాళాన్ని ఎందుకు తిరిగివ్వలేదని బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిలు రాహుల్ గాంధీకి కుడి, ఎడమ కన్నులాంటి వారని విమర్శించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలన తీరు బీఆర్ఎస్ అడుగుజాడల్లో వెళ్తున్నట్లుగానే ఉందన్నారు. బీఆర్ఎస్ సకల జనుల సర్వే అంటే కాంగ్రెస్ సమగ్ర కుల సర్వే అంటోందన్నారు. రెండు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల మయం చేస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా ఫిరాయింపులకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాటకాలను తాము బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణం పేరిట అయ్యప్ప సొసైటీ కట్టడాలను కేసీఆర్ ప్రభుత్వం కూల్చేసిందని, ఇప్పుడు హైడ్రా పేరుతో కాంగ్రెస్ నిర్మాణాలు కూల్చేస్తోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను జైలుకు పంపుతామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ అదేమీ జరగడం లేదన్నారు.ఆరు మోసాలు... అరవై ఆరు అబద్ధాలతో టైంపాస్ చేస్తామంటే కుదరదన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే దోచుకోవడం... దాచుకోవడమేనా? అని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో అత్యాచారాలు, హత్యలు జరిగాయన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.



# పింఛన్ కోసం వృద్ధులు పడిగాపులు

### నాటి ప్రభుత్వంలో ఠంఛన్‌గా వచ్చేది..
### కాంగ్రెస్ హయాంలో 20 దాటినా రాని పరిస్థితి
### ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 27 (వెలుతురు):** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో వృద్ధులు ఎవరి మీద ఆధారపడకుండా మందు బిళ్లలు, ఇంటి నిత్యావసరాలు పింఛన్ డబ్బులతో తెచ్చుకునేవారని, కానీ కాంగ్రెస్ పాలనలో అది సాధ్యం కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ఏలుబడిలో వృద్ధులు పింఛన్ల కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. నెలానెలా సరైన సమయంలో పింఛన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నిత్యం ఎక్కడో చోట పింఛన్ల కోసం రోడ్డెక్కుతున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో పింఛన్ వృద్ధులు రోడ్డెక్కి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో నెలనెలా సక్రమంగా పింఛన్ వచ్చేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చినంక పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని వాపోయారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీసుల్లో ఇచ్చేవారని.. నవంబర్ 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండురోజుల్లోనే వచ్చేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వృద్ధులు శాంతించారు. తెలంగాణాలో పింఛన్ల కోసం కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని ఎవరు అనుకున్నారు.. టంచన్‌గా అకౌంట్లో పడే పడే పైసలు ఆగిపోతాయని ఎవరునుకున్నారు? అన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లాక్షా యాభై వేల కోట్లు వెదజల్లి.. కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్ డబ్బులను ఆపుతారని అనుకున్నారన్నారు. మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవరు ఊహించారని.. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటాయని ఎవరనుకున్నారు..? మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు? అంటూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

# గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

### ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం
### గంజాయి నిర్మూలనకు సరికొత్త వ్యూహం
### నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్‌గా నామకరణం

**అమరావతి, నవంబర్ 27(వెలుతురు):** గంజాయి విక్రయాలకు చెక్ పెట్టేందుకు ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. గంజాయి అమ్మే వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నిలిపివేయాలని నిర్ణయించింది. నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ బుధవారం భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. అలాగే యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, సచివాలయాల పరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈగల్ కమిటీల్లో మహిళా సంఘాలు, ఆశా వర్కర్లలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.అమరావతి సచివాలయంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన బుధవారం ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరును 'ఈగల్'గా మార్చడంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. టాస్క్ ఫోర్స్ విధివిధానాలతో పాటు కీలక నిర్ణయాల దిశగా సబ్ కమిటీ సమాలోచనలు జరిపింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రులు సంధ్యారాణి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ కట్టడి చేయడంతోపాటు బాధితులను ఆ వ్యసనం నుంచి బయటపడేయడం, గంజాయి సాగు, మత్తుపదార్థాల విక్రేతల మీద కఠిన చర్యలు




తీసుకోవడంపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాల అమలుకు యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

ఈ టాస్క్‌ఫోర్స్ విధివిధానాలతోపాటు మరికొన్ని కీలక నిర్ణయాలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టేందుకు పోలీసులు స్మార్ట్ వర్క్ చేస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయిని అరికట్టేందుకు టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి సాగుదారుల ఆట కట్టిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డ్రోన్లతో గంజాయి సాగును అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో 3. 55 ఎకరాల్లో సాగుచేస్తున్న గంజాయిని డ్రోన్ల సాయంతో గుర్తించి ధ్వంసం చేశారు. మూడు అడుగుల ఎత్తు మేర పెరిగిన గంజాయి మొక్కలను కనిపెట్టేలా డ్రోన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు.డ్రోన్లలో హై డెఫినీషన్ ఫొటోలు తీసే మల్టీ స్పెక్ట్రల్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. గంజాయి మొక్కలను గుర్తించేందుకు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో గూగుల్ సహాయం తీసుకుని గంజాయి సాగును గుర్తించనుంది. గంజాయిని సమూలంగా ధ్వంసం చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని అధికారులు తెలిపారు.

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు

### మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి
### మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం
### దాదాపు ఖరారైనట్టు చెబుతున్న నేతలు
### మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ
### జనసేన నుంచి నాగబాబుకు అవకాశం

**అమరావతి, నవంబర్ 27 (వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా? లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా?. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది..ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారు కూటమి నేతలు.. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని.. మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు.

ఇక.. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం..! అలాగే, జనసేన నుంచి నాగబాబు.. బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు.అయితే.. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా.. ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్ల పదవీకాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం.నాలుగేళ్ల టర్మ్ ఉన్న రెండో సీటు కోసం విపరీతమైన పోటీ నడుస్తోంది. ఈ సీటును జనసేనకు ఇస్తే మెగా బ్రదర్ నాగబాబుకు అవకాశం ఇవ్వొచ్చని టాక్.



ఒకవేళ రెండేళ్ల టర్మ్ సీటును గాని జనసేనకు కేటాయిస్తే మాత్రం నాగబాబు తప్పుకోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇక, బీజేపీ నుంచి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. కిరణ్‌కు బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చిందని.. కచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నారు. కాకినాడకు చెందిన సానా సతీష్ కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు ఇంకా మూడ్రోజులు మాత్రమే టైముంది. ఈనెల 30లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. మరి, మూడు సీట్లను మూడు పార్టీలూ సమానంగా పంచుకుంటాయా? లేక లెక్క మారుతుందా?. మరో మూడ్రోజుల్లో తేలిపోనుంది. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది.

రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్త్‌లు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం.అయితే, గత కొన్నేళ్లుగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్‌ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది.. ఆసక్తికరంగా మారింది.

ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్‌ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేదు.. దీంతో మున్ముందు ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ టీడీపీ కూటమికే దక్కనున్నాయి.

## నవంబర్ 29,30 తేదీలలో జనగామ జిల్లా పాలకుర్తిలో యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశాలు

### రాజ్యాధికారం లోకి ఉత్పత్తి శక్తులు రావాలి
### రాష్ట్ర కమిటీ సమావేశంలో కార్యాచరణ
### రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**హైదరాబాద్, నవంబర్ 27(వెలుతురు):** నవంబర్ 29, 30 తేదీలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల పురిటిగడ్డ చిట్యాల అయిలమ్మ, దొడ్డి కొమురయ్యలు నడియాడిన జనగామ జిల్లా పాలకుర్తి శుభం పంక్షన్ హాల్‌లో యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశంలు జరుగుతున్నాయి అని ఈ సమావేశం లు విజయవంతం చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు.



27-11-2024 రోజున రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో

ఈ సమావేశం ఉత్పత్తి శక్తులు అయిన కష్టజీవుల రాజ్యాధికారం లోకి వచ్చినపుడు మాత్రమే సంపద సమాన పంపిని జరుగుతుంది అని అపుడు మాత్రమే సమాజంలో అసమానతలు రూపు మాపడానికి మార్గం ఏర్పడుతుంది అని ఇందు కోసం యంసిపిఐ(యు) నిరంతరం కృషి చేస్తున్నది అని ఈ సమావేశం లో అందుకోసం నిర్ణయం లు తీసుకోవడం జరుగుతుంది.

ఇప్పడికె తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం గా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (BLF) ఏర్పడి పని చేస్తుంది అని గత శాసనసభ ఎన్నికల్లో ఏ పాలకవర్గ పార్టీతో పొత్తు లేకుండా ప్రత్యామ్నాయంగా పోటీలో నిలిచింది

అని ఇదే సరైన మార్గం అని యంసిపిఐ(యు) విశ్వసిస్తు అందుకు కలిసి వచ్చే శక్తులతో కలిసి రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్నదని, రాజ్యాధికారం కోసం ప్రజా పోరాటాలకు సమాయత్తం కావడానికి ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

## రామంతాపూర్‌లో పేలిన ఎలక్ట్రిక్ బైక్
### పక్కన ఉన్న మరో 8 బైక్ లు దగ్ధం..!

**హైదరాబాద్, నవంబర్ 27(వెలుతురు):** హైదరాబాద్ రామంతాపూర్‌లో ఓ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ ఒక్కసారిగా పేలి మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే పార్కింగ్ లో ఉన్న మరో 8 బైక్ లకు మంటలు వ్యాపించాయి. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వివేక్ నగర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది.

మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగా బైకులు దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసుకున్న ఉప్పల్ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఇటీవలే జగిత్యాల జిల్లాలో కూడా ఎలక్ట్రిక్ బైక్ పేలింది. జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో బైక్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. ఈ ఘటన జరిగింది. ఛార్జింగ్ పెట్టిన కేవలం ఐదు నిమిషాలలోనే బైక్ పేలిపోయింది. కొనుగోలు చేసి 40 రోజులు కాకముందే బైక్ పేలడంపై బాధితుడు బెతి తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు. బైక్ డిక్కీలోనే వరి ధాన్యం డబ్బులు సుమారు రూ.1.90 లక్షలు ఉన్నట్టు బాధితుడు తిరుపతి రెడ్డి వాపోయారు.చాలా చోట్ల ఎలక్ట్రిక్ బైకులు పేలుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అయితే వీటికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాలా అనే విషయంలో స్పష్టత రావటం లేదు. మరోవైపు ఎలక్ట్రిక్ బైకుల కోనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. మార్కెట్ లోకి కొత్త కొత్త రకాల బైకులు వస్తున్నాయి.



వంటచేయడం రాదనే బెంగ అవసరం లేదుబంధువులొచ్చినా భయం వద్దుపిల్లలకు రోజూ వెరైటీ వంటకాల విందుఆన్ లైన్ లో వెలిసిన కిచెన్లుఫుడ్ బిజినెస్‌లో దూసుకుపోతున్న మహిళలు మనకు ఎన్నో పండుగలున్నాయి. పండుగల రోజు మనం ఏం చేస్తాం ? కేవలం పూజలు, వ్రతాలతోనే సరిపెడతామా? పండుగలనేవి.. రకరకాల పిండివంటలు, రుచికరమైన ఆహార పదార్థాలను తయారుచేసుకుని కడుపారా ఆరగించి ఆనందించే సందర్భాలు. ఆ రోజుల్లో పేద, ధనిక తేడాలేకండా అందరి ఇంటి వంటగదులూ హడావుడిగా ఉంటాయి. గిన్నెలు, గరిటెల శబ్దాలు వినసొంపుగా చెవులను చేరుతుంటాయి. మరి ఇంకెందుకు ఆలస్యం... వెంటనే లాగిన్ అవ్వండి... నోరూరించే వంటలను చూసి నేర్చుకోండి.



# విభిన్న రుచుల లోగిళ్లు...
# ఆన్‌లైన్ వంటిళ్లు

ఇలాంటి సందర్భాల్లో కొత్తగా ఏం వంటలు చేయవచ్చు? కుటుంబ సభ్యులకు కొత్త రుచులను ఏ రకంగా అందించాలి? ఇవి సాధారణంగా ప్రతి మహిళకీ, ప్రతి గృహిణికీ ఎదురయ్యే సందేహాలు. అయితే మీ కోసమే ఈ ఆర్టికల్. చదవండి. ఆన్‌లైన్ వంట ఇళ్లలో లాగిన్ అవ్వండి. పెద్ద పెద్ద చదువులు చదివి కూడా ఆన్ లైన్ కిచెన్‌ని ప్రారంభించి, వంటలు, చెఫ్‌ల సమాచారాన్ని సృజనాత్మకంగా అందించి, తమ ప్రొడక్ట్‌కి బ్రాండ్ వేల్యూ పెంచుకుంటున్నారు. పాతకాలం అమ్మమ్మలు, బామ్మల కాలం నాటి పిండివంటల నుంచి నేటి తరం ఆధునిక యువత ఇష్టపడే ఫాస్ట్ ఫుడ్ వరకూ అన్ని రకాల సమాచారం ఒక్క క్లిక్‌లో లభ్యం.

### అర్చనాస్ కిచెన్:

అర్చన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యోగా టీచర్. కొద్ది కాలానికి వివాహం, తల్లిగా కొత్త బాధ్యతలు. అంతటితో



ఆగలేదు. మరో కొత్త విభిన్న పాత్రకు సిద్ధమయ్యారు అర్చన. అలా మొదలైంది... అర్చనాస్ కిచెన్. ఆధునిక జీవనశైలి మన ఆరోగ్యంపై ఎంతో ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తోందనేది కాదనలేని సత్యం. దీనిలో ముఖ్యమైనది ఫాస్ట్ ఫుడ్స్. అందుకే అర్చన దీనిపైనే దృష్టిపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాస్ట్ ఫుడ్స్ రెసిపీలకి పోషక విలువలను జోడించి తన వెబ్ సైట్లో పోస్ట్ చేయసాగారు. అంతే కాదు... వివిధ సందర్భాలకు తగిన రెసిపీలు, సీజనల్ వంటలు... మరెన్నో రకాలు అర్చనాస్ కిచెన్ లో ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి.



### సుబ్బూస్ కిచెన్:

దక్షిణ భారత వంటల ప్రత్యేకం "సుబ్బూస్ కిచెన్". దక్షిణ భారత ఆహార పదార్థాలకు ఎంతో పురాతన ప్రాశస్త్యం ఉన్నవి. ఆ సంప్రదాయ వంటకాలను తన సైట్ లో ఉంచారు సుబ్బు. "ఇవన్నీ నేను మా అమ్మ నుంచి నేర్చుకున్నా" అని గర్వంగా చెబుతారు ఆమె. చాలామందికి వంట చేయడం అంటే ఇష్టం ఉండదు. అలాంటివారికి దానిపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ బ్లాగ్ ప్రారంభించారు. వంట అంటే బ్రహ్మవిద్యేమీ కాదు... ఇష్టంతో చేస్తే ఎంతో ఆనందంగా, సులభంగా నచ్చిన వంటకాన్ని వండివార్చేయొచ్చు. దానికి కావలసినదంతా సుబ్బూస్ కిచెన్ లో చూడవచ్చు.

### మంజులాస్ కిచెన్:

జైనుల సిద్ధాంతం... "లివ్ అండ్ లెట్ లివ్" (బ్రతకండి, బ్రతకనివ్వండి). ఇదే మంజులాస్ కిచెన్‌ని నడిపించే మూలసూత్రం. కూరలు అందంగా కనబడేందుకు ఫ్లేవర్లను కలిపే బదులు... రుచి పెంచేందుకు కొద్ది మొత్తంలో మసాలా దినుసులు, సుగంధ దినుసులు కలపడం ఉత్తమం. పైగా ఇది పురాతన కాలం నుంచీ వస్తున్న అలవాటు. ఈ రకంగా సహజసిద్ధమైన పద్ధతుల్లో తయారయ్యే పదార్థాల వివరాలెన్నో మనం ఈ సైట్ ని బ్రౌజ్ చేస్తుంటే తెలుసుకోవచ్చు. ఇక్కడున్న వీడియోలు, ట్యుటోరియల్స్ చూసి ఎవరైనా... చాలా సులభంగా రుచికరమైన పదార్థాలు తయారుచేయవచ్చు.

### బేకర్ ఇన్ డిస్గైజ్:

బేకింగ్... ఇదొక ఆర్ట్. మన చుట్టూ ఎన్నో బేకరీలు ఉంటాయి... కానీ అన్నింట్లో ఐటమ్స్ రుచిగా ఉండవు కదా. అందుకే బేకింగ్ ఈజ్ యాన్ ఆర్ట్. ఆ ఆర్ట్‌లో ప్రత్యేకత సాధించింది శర్వాణి. ఏ పదార్థాన్ని ఎంత పాళ్లలో కలపాలి, ఏ టెంపరేచర్ వద్ద ఎంతసేపు ఒవెన్‌లో ఉంచాలి... ఇవన్నీ ఒకరు చెబితే వచ్చేవి కాదు అంటారు శర్వాణి. చేస్తున్న పనిపై ఆసక్తి, అభిరుచి ఉన్నప్పుడే ఫలితం కూడా గొప్పగా ఉంటుందనేది ఆమె నమ్మకం. ఈ నమ్మకమే ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టింది. బేకర్ ఇన్ డిస్గైజ్‌లో మీరు శర్వాణి సొంత రెసిపీలతో పాటు మరెన్నో రెసిపీల గురించి తెలుసుకోవచ్చు.

### శైలూస్ ఫుడ్:

ఫుడ్ బ్లాగుల్లో ప్రముఖమైన వాటిలో శైలూస్ ఫుడ్ ఒకటి. ఇలా ఎందుకంటున్నామో తెలియాలంటే ఓసారి మీ కంప్యూటర్లో "శైలూస్ ఫుడ్" ఓపెన్ చేయండి. కంప్యూటర్ స్క్రీన్ పై ఫొటోలు చూస్తుంటేనే మనకు నోరూరుతుంది. అంత అందంగా ఉంటాయి శైలూస్ కిచెన్ లో సిద్ధమైన ఆహారపదార్థాలు. ఈ బ్లాగ్ లో భారత్ లోని అన్ని ప్రాంతాల ఫుడ్ ఐటమ్స్ వివరాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంధ్రా రెసిపీలకు ఇది ప్రత్యేకమని చెప్పుకోవచ్చు.

### షో మి ద కర్రీ:

వంట ఎలా చేయాలి అనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వంట ఎలా చేయకూడదు అనేది తెలుసుకోవడం అంతకన్నా ముఖ్యం. హేతల్, అనూజ... వీరిద్దరూ తమ పిల్లలకి, కుటుంబానికి చాలా సంవత్సరాలు ఆహారం వండిపెట్టారు. ఎవరికైనా సర్వసాధారణం... అప్పుడప్పుడూ రుచి కొద్దిగా అటూఇటూ అవ్వడం. దీనికి వీరిద్దరూ అతీతులేమీ కాదు. అలా వారి కుటుంబం, పిల్లలూ నిత్యం ఇస్తున్న ఫీడ్ బ్యాక్ వారిలో ఓ కొత్త ఆలోచన రేకెత్తించింది. ఎందుకు ఓ వెబ్ సైట్ ప్రారంభించకూడదు అని. అంతే... దక్షిణ భారత వంటల రెసిపీలతో సైట్ సిద్ధం చేశారు. ఇందులో కేవలం వారి రెసిపీలే కాదు... వంట చేస్తున్న సమయంలో మీ అనుభవాలు, అభిప్రాయాలు ఇతరులతో పంచుకోవచ్చు. అలాగే మీ కొత్త వంటలు, ఫెయిలైన రెసిపీలు... తద్వారా కలిగిన అనుభవాలను సరదాగా వీడియోలు, పాడ్ కాస్ట్‌ల రూపంలో పోస్ట్ చేయవచ్చు.

### మై డైవర్సిటీ కిచెన్:

ఇది కేవలం ఓ రెసిపీ బ్లాగ్ మాత్రమే కాదు... అపర్ణ జీవితం. అపర్ణకి ఓ ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. అదేమిటంటే... రకరకాల ఆహార పదార్థాలను తయారుచేసి, వాటిని తన సొంత కెమెరాతో ఫొటోలు తీసుకుని చూసి మురిసిపోయేది. ఆ ఆసక్తే ఈరోజు "మై డైవర్సిటీ కిచెన్"లో విస్తృత ఫొటో లైబ్రరీ ఏర్పాటుని సులభం చేసింది. ఈ బ్లాగ్‌కి ఉన్న మరో ప్రత్యేకత... ఇందులో ఉన్నవన్నీ వెజిటేరియన్ రెసిపీలు మాత్రమే. బియ్యం, కూరలు, పప్పులు, కొబ్బరి... ఇలా సాధారణంగా ఇంట్లో లభించేవాటితోనే విభిన్న రుచులను సిద్ధం చేసే మెళకువలు ఎన్నో ఈ బ్లాగ్ లో లభ్యమవుతాయి. కేవలం భోజన సంబంధ పదార్థాలే కాదు... వెనిలా వంటి వివిధ ఫ్లేవర్ల ఐస్ క్రీమ్, చాక్లెట్ తయారీ వంటివి కూడా "మై డైవర్సిటీ కిచెన్" మనకు నేర్పిస్తుంది.

### ఎడిబుల్ గార్డెన్:

నాగ్స్... ఈమె కేరళ, హైదరాబాద్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరాల్లో వివిధ ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూ... పెళ్లి, భర్త, పిల్లలు... ఇవే జీవితంగా గడిపేవారు. అయితే ఇది ఆమెకు సంతృప్తి నివ్వలేదు. ఇంకా ఏదో ప్రత్యేకంగా చేయాలని నిరంతరం తపనపడేవారు. ఆ తపన నుంచి పుట్టినదే "ఎడిబుల్ గార్డెన్". ఆన్ లైన్ లో విహరించే మహిళల్లో ఈ బ్లాగ్ పేరు తెలియనివారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! తన కేరళ, తమిళనాడు వంటకాలకు, విదేశీ రెసిపీలను జతచేసి అందించడమే ఈ గార్డెన్ ప్రత్యేకత. కొత్త కొత్త వంటకాలను ఎలా తయారుచేయాలనేదానిపైనే నాగ్స్ దృష్టి. అందుకే ఈ బ్లాక్ మిగిలిన వాటికంటే భిన్నంగా ఉంటుంది.

### నిషా మధులిక:

నిషా వివరించే వంటకాలను మనం కూడా చాలా సులభంగా మన ఇళ్లలో తయారుచేసుకోవచ్చు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధిచెందిన వంటలను అందించడమే ఈ వెబ్ సైట్ ప్రత్యేకత. మొదట్లో కేవలం రెసిపీలకు సంబంధించిన ఆర్టికల్స్ మాత్రమే ఈ సైట్ లో ఉండేవి. క్రమంగా వీడియో ట్యుటోరియల్స్ కూడా పోస్ట్ చేయసాగారు. ఈ వీడియోలు, రెసిపీలు అన్నీ హిందీభాషలో ఉండటం ఈ సైట్ ప్రాచుర్యానికి మరింత దోహదపడింది.



## 100 వంటలు చేస్తుంది!

బెంగళూరుకి చెందిన మెకానికల్ చెఫ్ ఘుమఘుమలాడే భారతీయ వంటకాలు చేస్తుంది. సుమారుగా 100 వంటలను అవలీలగా చేసి పెడుతుంది. ఇందులో ఉండే సూచనలను పాటిస్తూ రుచికరమైన వంటకాలను మనకు రుచి చూపిస్తుంది.

వంట వండాలంటే పెద్ద ప్రహసనమే చేయాలి. కొన్నిసార్లు ఉప్పు, కారాలు ఎక్కువైతే.. కొన్నిసార్లు ఏ రుచిపచి ఉండవు. అన్నీ కుదిరినప్పుడు మాత్రం అవురావురుమంటూ లాగించేస్తాం. అలా రోజూ లొట్టలేసుకుంటూ తినడానికి



ఓ రోబో వంట చేయబోతున్నది. మనకు కావాల్సిన వంటకాలకు సంబంధించిన పదార్థాలను ఈ రోబో పైన ఉండే బాక్సుల్లో నింపాల్సి ఉంటుంది. అది వంటకాలకు కావాల్సినంత మోతాదులో తీసుకొని వంట పూర్తి చేస్తుంది. ముందుగా మనకు కావాల్సిన వంటకమేదో దీనికి అనుసంధానమై ఉన్న కంప్యూటర్ సహాయంతో దానికి అసైన్ చేయాలి. దీన్ని బెంగళూరుకి చెందిన సోహన్ సుజే కార్లోస్, అర్పిత్ శర్మ అనే ఇద్దరు తయారుచేశారు. ఇందులో సోహన్ మెషీన్ లెర్నింగ్ రీసెర్చర్, అర్పిత్ ఎయిరోస్పేస్ ఇంజినీర్. వీళ్లిద్దరూ కలిసి ఎంతో శ్రమపడి దీన్ని తయారు చేశారు.

అయితే ఇంకా గ్రైండింగ్, ప్రెషర్ కుక్కింగ్‌లాంటివి ఈ రోబోకు పెద్దగా చేయడం రాదు. ఇప్పటిదాకా ఉప్మా, చోలే మసాలా, మటర్ పన్నీర్, దాల్ తడ్ఖా.. ఇలాంటి వందకు పైగా వంటకాలను ఇది చేయగలదు. వంటరాని అమ్మాయిలకు, బ్రహ్మచారులకు ఇదో పెద్ద వరమే అని చెప్పొచ్చు. ఇది ఇంకా ప్రయోగదశలోనే ఉంది. అతి త్వరలోనే దీన్ని మార్కెట్‌లోకి విడుదల చేయనున్నారు.

## పెండలంతో వంటలు


దుంప జాతికి చెందిన పెండలం వాడకం ఆహార పదార్థాల్లో తక్కువే. విలువైన పోషకాలున్న ఈ దుంపలతో చేసే విభిన్నమైన వంటలు మంచి రుచినే కాదు, శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, విటమిన్లు, పొటాషియం, పీచు వంటి పోషకాలు వీటిలో సమృద్ధిగా లభిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు అధికంగా ఉంటాయి. మహిళల్లో ఈజెన్ స్థాయిల్ని పెంచేందుకు దోహదపడతాయి. పెండలం ఆకులను నీటిలో మరగబెట్టి తాగితే విరేచనాలు, తలనొప్పి, తిమ్మిర్లు తగ్గుముఖం పడతాయి. చేదు తగ్గడానికి పెండలం ఆకుల రసంలో కాస్త తేనె వేసుకుని తాగితే శరీరం తక్షణం శక్తిని పుంజుకుంటుంది. పెండలంతో పలురకాల కూరలు, చట్నీలు, గ్రేవీలు, కెబాబ్‌లు, పులుసు, చిప్స్ వంటివి చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో దీన్ని 'తెల్లకంద'గా వ్యవహరిస్తారు.

### చిప్స్



పెండలం 1 కేజీ
కారం 1/2 కప్పు
పుట్నాల పప్పు 1 కప్పు
వేరుశెనగ పప్పు 1 కప్పు
కరివేపాకు కాస్త
నూనె 250 గ్రా.
ఉప్పు 5 చెంచాలు
జీలకర్ర 2 చెంచాలు

పెండలం దుంపలపై చెక్కు తీసి ఉప్పు రాసి కాసేపు ఎండలో పెట్టాలి. నీరంతా ఇగిరిపోయాక దుంప ముక్కలను సన్నగా తరగాలి. బాణలిలో నూనె కాగాక వేరుశెనగ పప్పు, పుట్నాల పప్పు, జీలకర్ర, పెండలం ముక్కలను దోరగా వేయించాలి. చివరగా ఉప్పు, కారం కలపాలి. ఈ చిప్స్‌ను సాయంత్రం వేళ స్నాక్స్‌గా తినొచ్చు.



### పులుసు

పెండలం ముక్కలు 5 కప్పులు
చింతపండు రసం 8 కప్పులు
కొత్తిమీర కొంచెం
నువ్వుల పొడి 1/2 కప్పు
కరివేపాకు కొంచెం
కొబ్బరి కోరు 1/2 కప్పు



బియ్యప్పిండి 1 కప్పు, మెంతులు 1 చెంచా
జీలకట్ట 1 చెంచా, ఇంగువ కాస్త
పసుపు కొంచెం, , ఎండుమిర్చి 5
పచ్చిమిర్చి 5, ఉల్లిముక్కలు 1 కప్పు
ఉప్పు 2 చెంచాలు

బాణలిలో పోపులు వేయించి, అందులో కొబ్బరి కోరు కలపాలి. చింతపండు రసాన్ని మరగించాక పోపు కలపాలి. వేరే గిన్నెలో ఉల్లి, పెండలం ముక్కలు ఉడికించి, మరగించిన చింతపండు రసంలో వేయాలి. చివరగా ఇంగువ, బియ్యప్పిండి కలిపి, పొంగు వస్తుండగా పులుసును కిందకు దింపేయాలి.

### కూర



పెండలం ముక్కలు 2 కప్పులు
ఉప్పు 1 చెంచా
పసుపు 1/2 చెంచా
ఎండుమిర్చి 5
మినప్పప్పు, శెనగపప్పు 4 చెంచాలు
ఆవాలు, జీలకట్ట 2 చెంచాలు
పచ్చిమిర్చి 6
కరివేపాకు కొంచెం

పసుపు, ఉప్పు వేసి పెండలం ముక్కల్ని నీటిలో ఉడికించి వార్చి పెట్టాలి.

బాణలిలో పోపులు వేయించాక అందులో నలగ్గొట్టిన ఎండుమిర్చి, పచ్చిమిర్చి, పెండలం ముక్కలు, ఉప్పు కలపాలి. చివరగా నిమ్మరసం వేయాలి. ఈ కూర అన్నం, చపాతీ, పూరీల్లోకి బాగుంటుంది.

### అల్లం కూర

అల్లం, పచ్చిమిర్చి పేస్ట్ 1/2 కప్పు
పెండలం ముక్కలు 4 కప్పులు
నూనె 5 చెంచాలు, ఎండుమిర్చి 4
కరివేపాకు కొంచెం,
పోపులు 4 చెంచాలు
ఉప్పు 2 చెంచాలు
పసుపు 1/2 చెంచా

ముందుగా ఉప్పు, పసుపువేసి పెండలం ముక్కలను ఉడికించాలి. బాణలిలో పోపులు వేయించి, పచ్చిమిర్చి పేస్ట్ కలపాలి. ఇందులో పెండలం ముక్కలు, ఉప్పు వేస్తే రుచికరమైన కూర సిద్ధం.



# నయన దంపతులపై దావా

## డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్...

లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది. కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.


తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని చెప్పుకొచ్చింది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గొన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది.

# నా కేరీర్‌లో ఎక్కువ కష్టపడింది వర్షం సినిమాకే : త్రిష

దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయాం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకొచ్చింది.

వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.






# కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్.. పెళ్లి గురించి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.



# అక్కినేని చిన్నకోడలు బ్యాక్ గ్రౌండ్ మీకు తెలుసా..?

యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. అయితే, ప్రస్తుతం అక్కినేని ఇంటికి కాబోయే కోడలు జైనబ్ గురించి తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆమె ఎవరు..? బ్యాగ్రౌండ్ ఏంటి..? అంటూ నెటిజన్లు, అక్కినేని అభిమానునలు తెగ సెర్చ్ చేసేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం..



సోషల్ మీడియా కథనాలు, టాలీవుడ్ సర్కిల్ నుంచి అందిన సమాచారం ప్రకారం.. 27 ఏళ్ల జైనబ్‌కు చాలా పెద్ద బ్యాగ్రౌండే ఉన్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో పుట్టిన జైనబ్ రవ్జీ ముంబైలో స్థిరపడినట్లు సమాచారం. ఆమెకు చిత్రకారిణి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మంచి పేరుంది. మన దేశంలోనే కాకుండా దుబాయ్, లండన్‌లోనూ ప్రదర్శనలిచ్చినట్లు తెలిసింది. అంతేకాదు.. ఎంఎఫ్ హుస్సేన్ దర్శకత్వంలో 'మీనాక్షి: ఎ టేల్ ఆఫ్ త్రీ సిటీస్' సినిమాలో కూడా జైనబ్ రవ్జీ యాక్ట్ చేశారు. ఆ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు, కునాల్ కపూర్ నటించారు. పెయింటర్‌గా మంచి పేరున్నా.. జైనబ్ రవ్జీ చాలా లో-ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తుంటారు. ఇక ఆమె తండ్రి జుల్ఫీ రవ్జీ రియల్ ఎస్టేట్ టైకూన్. ఈ రంగంలో ఆయనకు 30 ఏళ్ల అనుభవం ఉంది. అంతేకాదు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ముఖ్య సలహాదారునిగా పనిచేశారు. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా సేవలు అందించారు. అఖిల్‌తో జైనబ్ ఎంగేజ్మెంట్ వేళ.. జుల్ఫీ రవ్జీని నవంబర్ 13, 2019న ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఇప్పుడు వైరల్‌గా మారింది. జుల్ఫీ రైవ్జీ కుటుంబానికి వేల కోట్ల ఆస్తులున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీలో అక్కినేని కుటుంబానికి ఎంత పేరు ప్రఖ్యాతలున్నాయో.. గల్ఫ్ దేశాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో జుల్ఫీ రవ్జీకి అంత పేరుంది. మిడిల్ ఈస్ట్ దేశాల్లోనే ఒక పెద్ద రియల్ ఎస్టేట్ టైకూన్‌గా ఆయన పేరుగాంచారు. ఇక నాగార్జున, జుల్ఫీ రవ్జీకి కొన్నేళ్లుగా స్నేహ బంధం కూడా ఉన్నట్లు తెలిసింది. ఆ స్నేహానికి తోడు అఖిల్-జైనబ్ మధ్య ప్రేమ ఈ రెండు కుటుంబాలను మరింత దగ్గర చేయబోతోంది. ఇక నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం డిసెంబర్ 4వ తేదీన అంగరంగ వైభవంగా జరగనున్న విషయం తెలిసిందే. వీరి వివాహం అయిన తర్వాత ఓ మంచి ముహూర్తం చూసి అఖిల్ జైనబ్ పెళ్లి కూడా చేయాలని అక్కినేని కుటుంబం భావిస్తున్నట్లు తెలిసింది.



## హాయ్.. నేను రానా దగ్గుబాటిలో సందడి చేసిన శ్రీలీల, జొన్నల గడ్డ

టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి కాంపౌండ్ నుంచి వస్తోన్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. హాయ్.. నేను రానా దగ్గుబాటి.. అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ రానా షేర్ చేసిన ఇంట్రో వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సెకండ్ ఎపిసోడ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. ఈ ఎపిసోడ్‌లో సిద్దు జొన్నలగడ్డ, శ్రీలీల సందడి చేశారు. డీజే టిల్లు స్టైల్‌లో సిద్దు, శ్రీలీల మధ్య వచ్చే ప్రోమో ఫన్‌గా సాగుతూ క్యూరియాసిటీ



పెంచుతోంది. సరదా చిట్‌చాట్, ఆటపాటలతో ఎపిసోడ్ ఉండబోతున్నట్టు ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది. ఈ ప్రోమోపై ఓ లుక్కేయండి మరీ. ఫుల్ ఎపిసోడ్ శనివారం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఫస్ట్ ఎపిసోడ్‌లో నాని, తేజ సజ్జా, ప్రియాంకా అరుళ్ మోహన్ గెస్టులుగా హాజరయ్యారు. టాక్ షో నెక్ట్స్ ఎపిసోడ్స్‌లో నాగచైతన్య, ఎస్ఎస్ రాజమౌళి, దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్ సెలబ్రిటీలతో సందడిగా సాగనుంది.

# చిరుత వచ్చిదంటూ ప్రియాంకజైన్ ఫ్రాంక్

బుల్లితెర నటి ప్రియాంక జైన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'జానకి కలగనలేదు..', 'మౌన రాగం' వంటి సీరియల్స్‌తో బాగా ఫేమస్ అయ్యింది. తన అందం, అభినయంతో తెలుగింటి బుల్లితెర ఆడియెన్స్ కు బాగా చేరువైంది. ఇదే క్రమంలో బిగ్ బాస్ తెలుగు సీజన్-7 లో అడుగు పెట్టింది. తన ఆట, మాట తీరుతో మెప్పించి ఏకంగా టాప్-5లో నిలిచింది. ప్రియాంక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. తన ప్రియుడు, బుల్లితెర నటుడు శివకుమార్‌తో కలిసి తరచూ ప్రాంక్ వీడియోలు చేస్తూ సందడి చేస్తుంటుంది.

ఈ బుల్లితెర నటి తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. ప్రియాంక జైన్.. తన ప్రియుడు శివకుమార్‌తో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అయితే, అక్కడ కూడా ఓ ప్రాంక్ వీడియో చేసి నెట్టింట విమర్శలపాలవుతున్నారు ఈ లవ్‌బర్డ్స్. తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచరించే ఏడో మైలు రాయి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద వీరిద్దరూ కలిసి రీల్స్ చేశారు. చిరుత వచ్చిందంటూ ఫేక్ ఆడియో పెట్టి అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ వీడియోని తిరుమల దారిలో చిరుత ఎటాక్..? అనే క్యాప్షన్‌తో యూట్యూబ్‌లో వీడియో వదిలారు. చివరికి చిరుత లేదు..

అదంతా ప్రాంక్ అని నెటిజన్లను ఫూల్స్‌ని చేసేశారు. ప్రస్తుతం ఈ ప్రాంక్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు, శ్రీవారి భక్తులు ప్రియాంక జైన్ జంటపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పవిత్రమైన నడకదారి మార్గంలో అలాంటి వీడియోలు చేయడం ఏంటి..? అంటూ ప్రశ్నిస్తున్నారు. కేవలం వ్యూస్ కోసం, తిరుమల పవిత్రతను దెబ్బ తీస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఈ వీడియో ఆధారంగా..వారిద్దరిపై చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com